



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 11 మార్చి 2026 పేజీలు 15


- ఇల్లిగల్ దందా... మందుబాబులకు అడ్డ
- తెల్లవారు మొదలు రాత్రివరకు అన్నిరకాల మందులు ఇక్కడ దొరుకును
- బోగారంలో రెచ్చిపోతున్న బెల్ట్ నిర్వాహకులు
- పక్కనే పాఠశాల, అది ప్రధాన రోడ్డు అనే సోయే లేదు
- మద్యం మత్తులో గుడిసెలో ఫైటింగ్ అయిన ఇటు వైపు చూడని ఫ్రెండ్లీ పోలీసింగ్
- ఫిర్యాదు చేసిన అటు చూడని ఎక్సైజ్ శాఖ.... మరి నెలకు ఎంతనోనని స్థానికుల అనుమానం

## నో నజర్...చెల్ బెల్ట్‌లో

# అమ్మేద్దాం బ్రదర్

అడిగేవారు లేకుంటే అంగట్లో ఏమైనా అమ్ముకోవచ్చు అన్న మాటకు పూర్తిన్యాయం చేస్తున్నారు బోగారంలో మద్యం బెల్ట్ నిర్వాహకులు. తెల్లవారుజామున పాలప్యాకేట్ దుకాణం తెరువక ముందే 90ఎంఎల్ మద్యంను మందుబాబులకు అందుబాటులో ఉంచుతున్నారు ప్రబుద్ధులు. ఒక్కప్పుడు దేశ, విదేశాల వద్ద ఈ గ్రామంకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉండేది కానీ అది నేడు మందుబాబులకు అడ్డగా బ్రాండ్‌గా మార్చేసుకుంటు న్నారు గ్రామస్థులు. మాకు మేమే మీకు మీరే అంటే ఎమ్మో అనుకున్నాం కానీ ఏక్సైజ్ అధికారుల నజర్ ఇటువైపు లేదని గమనించిన బెల్ట్ నిర్వాహకులు దర్జాగా బహిరంగంగా మద్యం కౌంటర్ ఓపెన్ చేసి చల్ బ్రదర్స్ మనకు నో టెన్షన్ మనల్ని ఎవరు ఆపేది అంటూ అధిక ధరలు పెంచుతూ వ్యాపారం చేసుకుంటున్నారు బోగారంలో బెల్ట్ నిర్వాహకులు...

3లో



బోగారం మెయిన్ రోడ్డులో బెల్ట్ షాప్



గుడిసెల్లో మందుబాబుల సిట్టింగ్



బెల్ట్ షాప్ ముందు వాహనాల పార్కింగ్




## విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే

# చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

**రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 10) :** విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి హెచ్చరించారు. మంగళవారం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక అమలు పై జిల్లా కలెక్టర్ సి,నారాయణా రెడ్డి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ నిర్వహణ విధిగా చేపట్టాలని, అదే విధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. సమస్యలు లేని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఉగాది సందర్భంగా సామూహిక గృహప్రవేశాలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా


మిగతా 3లో

# పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 10) :** పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మంగళవారం ఆయన మహేశ్వరం మండలం పరిధిలోని సిరిగిరిపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, మహేశ్వరం ప్రధాన రహదారి శుభ్రత పనులను ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పరిపాలనను మెరుగుపరచడానికి చర్చించారు. ప్రాథమిక పాఠశాల సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థులు మరియు

మిగతా 3లో




విద్యార్థినుల చదువును పరిశీలిస్తున్న కలెక్టర్



# ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 10):** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయానికి వస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం

మిగతా 3లో



వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ దీపక్ తివారి

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించాలి





- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి 10):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంపై ప్రజాప్రతినిధులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈనెల 12వ తేదీన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లు, మేయర్లకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై వివరంగా తెలియజేయాలని సూచించారు. జూన్ 12వ తేదీ వరకు నిర్వహించనున్న 99 రోజుల

మిగతా 3లో

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( మార్చి 10 ) ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అన్ని ప్రజలందరికీ చేరేలా అధికారులతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తుర్కయంజాల్ డివిజన్ వార్డు కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు గడప గడపకు చేరాలని,ప్రజల వద్దనే ప్రభుత్వ పాలన జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు.సర్కిల్ పరిధిలోని అన్ని శాఖల అధికారులు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తకుర్మ సత్తయ్య, కొత్తకుర్మ శివకుమార్,సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి,సానిటేషన్ డి ఇ స్వర్ణ కుమార్, మాజీ కౌన్సిలర్లు కోశికె ఐలయ్య, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కాకుమాను సునీల్, గుండ్లపల్లి ధన్ రాజ్ గౌడ్, సామ భీం రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, మేతరీ దర్శన్, గుడ్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడ్డ వాహనాలకు నేడు వేలంపాట

▶▶ ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం వద్ద ఉదయం 10-30 గంటలకు వేలంపాట ప్రారంభం ▶▶ ఆసక్తి కలిగినవారు రూ.5వేల ధారావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలి : ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 10): ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల పరిధిలో ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో పట్టుబడ్డ వాహనాలకు బుధవారం వేలంపాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు.ఉదయం 10-30 గంటలకు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో చేపట్టే వేలం పాటలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగినవారు ప్రభుత్వ నిబంధనల మేరకు 5వేల రూపాయల ధారావత్తు రుసుము చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని అన్ని మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సి.ఐ బద్యానాథ్ చౌహాన్ కోరారు.

# ప్రణాళికబద్ధంగా పనులు కొనసాగాలి : ఎంపీడీవో బాలశంకర్





మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 10) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పనులు ప్రణాళికబద్ధంగా కొనసాగాలని ఎంపీడీవో బాలశంకర్ ఆదేశించారు. మండలంలోని నోముల, ఆగపల్లి గ్రామాలలో కొనసాగుతున్న ప్రగతిప్రణాళిక పనులను మంగళవారం తహసీల్దార్ ఎంవివి ప్రసాద్‌తో కలిసి ఎంపీడీవో బాలశంకర్ పరిశీలించారు. పనుల నిర్వహణలో గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో తడిపొడి చెత్త వేరువేరుగా సేకరించి సెగ్రిగేష్ షెడ్‌లకు తరలించడం జరుగుతుందని అన్నారు. తడి చెత్త ద్వారా కంపోస్టు ఎరువు తయారు చేసి పంట పొలాలకు వినియోగించాలని సూచించారు. దీని ద్వారా గ్రామపంచాయతీకి ఆదాయం సమకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఉమారాణి, నోముల సర్పంచ్ బత్తుల శృతి, ఆగపల్లి సర్పంచ్ లక్కుమల ఉమా ఈసీ విమల, ఉపసర్పంచ్‌లు దండేట్కర్ దుర్గేష్, యాట రమేష్, పంచాయతీ కార్యదర్శులు సుభద్ర దేవి, అనిల్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతి వాటర్‌మెన్‌కు మాజీ ఎమ్మెల్యే, మాజీ సర్పంచ్‌ల నివాళి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 10): కడ్తాల్ గ్రామపంచాయతిలో మల్టీపర్పస్ వర్కర్ (వాటర్‌మెన్) గా పనిచేసే హనుమానాయక్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డిలు మంగళవారం స్థానిక నాయకులు, గ్రామస్థులతో కలిసి హనుమానాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మాజీ సర్పంచ్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. హనుమానాయక్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, అండగా తాముంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ మాజీ సర్పంచ్ బీచ్యా నాయక్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు గణేష్ గౌడ్ నాయకులు గురిగళ్ల రామచంద్రయ్య, మంగలపల్లి నర్సింహ్మా, రాములు నాయక్, అశోక్ ముదిరాజ్, కేశని మహేష్, కోట్యా నాయక్, దేవ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో పట్టణం సర్వాంగ సుందరం...

▶▶ షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం... ▶▶ 18వ వార్డులో ప్రగతి ప్రణాళిక కార్యక్రమం..



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్(మార్చి 10): ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం ద్వారా షాద్‌నగర్ పట్టణం సర్వాంగ సుందరంగా మారుతుందని మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం అన్నారు. మంగళవారం 18వ వార్డులో సంతోషి చందులాల్‌తో కలిసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ నిర్వహణ పనులను పర్యవేక్షించారు. వార్డులో మురుగు కాలువలను శుభ్రం చేయడంతో పాటు చెత్తను తీశారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం సరికాదని, వీధుల్లో ఎప్పటికప్పుడు వార్డు ఆఫీసర్లు పర్యవేక్షించాలని, కాలనీల్లో మౌళిక వసతులను మెరుగుపరిచేందుకు మనందరం కృషి చేద్దాం అని, రానున్న రోజుల్లో మున్సిపాలిటీలల్లో ముమ్మరంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడదామని వివరించారు. ప్రాజ పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మురళీమోహన్, శివ, కాంగ్రెస్ యువ నేత జమాల్పూర్ చందులాల్, శంకర్, సత్తయ్య, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలి

-వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన బీజేపీ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి10)ః మహిళలు సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, జిల్లా యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి
సావిత్రి పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం చేవెళ్లలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మహిళల కోసం సావిత్రిబాయి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు విద్యాబోధన చేయడం జరిగిందన్నారు. తన భర్త జ్యోతిరావుపూలే సహకారంతో పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యాబోధన అందించారన్నారు. మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి మహిళలకు విద్యాబుద్దులు నేర్పించారని ఈసందర్భంగా గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఎస్సీమోర్చా అధ్యక్షులు ఆశోక్, సీనియర్ నాయకులు వెంకటేశ్, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, పీసరి శ్రీకాంత్, అల్లాడ అభిషేక్‌రెడ్డి, గణేష్, జయసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఉద్యమకారుల ముందస్తు అరెస్ట్....




మొయినాబాద్ మేజర్ న్యూస్ మార్చి 10 ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సర్వసాన్ని కూలిపోయి రోడ్డున పడ్డ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని గన్ పార్క్ వద్ద మిలియన్ మార్చ్ కార్యక్రమానికి వెళ్లకుండా మంగళవారం ఉదయం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక ఉద్యమకారుల కొందరిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు ఈ సందర్భంగా మొయినాబాద్ మండల ఉద్యమకారుల పోరం అధ్యక్షుడు నేలట మైపాల్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అప్పటి పాలకులు తమపై ఎన్నో కేసులు పెట్టారని అన్నారు తెలంగాణ వచ్చేవరకు పోరాడమని ఆ పోరాట ఫలితాలను ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోరాటంలో భాగస్వాములు కాని వారు అనుభవిస్తున్నారన్నారు కనీసం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోర్టు సూచించిన ఇంతవరకు హామీలను నెరవేర్చకపోవడం సరికాదన్నారు తమ హక్కుల కోసం గన్ పార్కు వద్ద నిరసన తెలిపేందుకు వెళుతున్న తమను అడ్డుకోవడం దుర దృష్ట కరమన్నారు అరెస్ట్ చేసిన వారిలో మహిపాల్ తో పాటు మరికొందరు ఉన్నారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

*మొదటిపేజీ తరువాయి...*

చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేసి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు. గ్రౌండింగ్ కానీ పనులు గ్రౌండింగ్ చేసి పూర్తి అయ్యేలా చూడాలని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, జనన మరణ ధృవీకరణ పత్రాలు వంటివి ఏ ఒక్క ఫైల్ కూడా పెండింగ్ లేకుండా నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మరమ్మత్తులు, పెయింటింగ్ పనులు చేపట్టాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఏఒక్క అధికారి కూడా నిర్లక్ష్య ధోరణి అవలంభించకుండా పని చేయాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. థీమ్ నోడల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులు వేగవంతం అయ్యే విధంగా చూడాలన్నారు. వేసవి మొదలైన సందర్భంగా జిల్లాలో ఎక్కడ కూడా నీటికి ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు అన్నీ ఏర్పాట్లు చేయాలని పరీక్ష కేంద్రంలో అన్నీ మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్వో సంగీత, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

*మొదటిపేజీ తరువాయి...*

అందించాలన్నారు.ప్రతి రోజు ఇన్ పేషెంట్ , ఔట్ పేషంట్ ఎంతమంది పేషంట్లు వస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు చెకప్ కు ఎంతమంది వస్తున్నారని అడిగి తెలుసుకొని వచ్చిన పేషెంట్ల తో కలెక్టర్ స్వయంగా మాట్లాడి ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని ప్రతి నెల ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయని అడిగి తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, ఔషధాల నిల్వలు, రోగులకు అందుతున్న సౌకర్యాలను ఈ సందర్భంగా పరిశీలించారు.వైద్య సిబ్బందితో మాట్లాడి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, మందుల అందుబాటు వంటి అంశాలను పరిశీలించారు. వైద్య సేవలు మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సిబంది హాజరు రిజిస్టర్, ఎన్ సి డి స్క్రినింగ్, హౌట్, ఇన్ ఫేషేంట్ల రిజిస్టర్ లను మరియు వార్డు రూమ్ , మందుల రూమ్ లను పరిశీలించారు. అనంతరం పక్కనే ఉన్న సఖి కేంద్రం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి స్వర్ణ కుమారి , డాక్టర్ సౌమ్య , రజని వైద్యులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలి

*మొదటిపేజీ తరువాయి...*

ఉపాధ్యాయులతో మాట్లాడారు. మహేశ్వరం ప్రధాన రహదారిలో శుభ్రత పనుల పురోగతిని సమీక్షించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎలాంటి ఫైల్స్ పెండింగులో లేకుండా చర్యలు తీసుకోవాలని, మార్చ్ 16వ తేదీ వరకు పరిష్కరించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బోధిస్తున్న విధానాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ వరకు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో 99 రోజుల పాటు కార్యచరణ అమలు చేయాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అదే విధంగా కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్లను పూర్తిగా పరిష్కరించాలని తెలిపారు. అధికారులు వారి పరిధిలోని అంశాలను దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. రోడ్లపైన చెత్త లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సేకరించిన చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు.కలెక్టర్ వెంట కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, ఎంపిడివో రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# నో నజర్... చెల్ బెల్ట్‌లో అమ్మేద్దాం బ్రదర్

**కీసర,మేజర్ న్యూస్,(మార్చి 10):** అడిగేవారు లేకుంటే అంగట్లో ఏమైనా అమ్ముకోవచ్చు అన్న మాటకు పూర్తిన్యాయం చేస్తున్నారు బోగారంలో మద్యం బెల్ట్ నిర్వాహకులు. తెల్లవారుజామున పాలప్యాకేట్ దుకాణం తెరువక ముందే 90ఎంఎల్ మద్యంను మందుబాబులకు అందుబాటులో ఉంచుతున్నారు ప్రబుద్ధులు. ఒక్కప్పుడు దేశ, విదేశాల వద్ద ఈ గ్రామంకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉండేది కానీ అది నేడు మందుబాబులకు అడ్డగా బ్రాండ్‌గా మార్చేసుకుంటున్నారు గ్రామస్థులు. మాకు మేమే మీకు మీరే అంటే ఎమ్మో అనుకున్నాం కానీ ఏక్సైజ్ అధికారుల నజర్ ఇటువైపు లేదని గమనించిన బెల్ట్ నిర్వాహకులు దర్జాగా బహిరంగంగా మద్యం కౌంటర్ ఓపెన్ చేసి చల్ బ్రదర్స్ మనకు నో టెన్షన్ మనల్ని ఎవరు ఆపేది అంటూ అధిక ధరలు పెంచుతూ వ్యాపారం చేసుకుంటున్నారు బోగారంలో బెల్ట్ నిర్వాహకులు...



ఎక్సైజ్ అధికారులుకు ఫిర్యాదు చేసిన పత్రం

**సూర్య ప్రత్యేక కథనం....**

బోగారం గ్రామంలో మద్యం షాపు లేకుండా పోవడంతో బెల్ట్ నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. అడిగే వారు లేరు, ఆపే వారు అంతకన్న లేకపోవడంతో మెయిన్ రోడ్డుపై షెటర్లు కిరాయికి తీసుకొని దర్జాగా బెల్ట్ నిర్వహిస్తున్నారు. ఓవైపు మద్యం బెల్ట్ లో దొరకడం, దానికి తోడు భోజన కేంద్రాలు అంటూ మందుబాబులకు సిట్టింగ్ కై గుడిసెలు ఏర్పాటు చేయడంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వెలిగిపోతున్నాయి. గతంలో దమ్మాయి గూడ మున్సిపల్ పరిధిలో మూడు, నాగారంలో మున్సిపల్ పరిధిలో మూడు, కీసరలో మూడు, అంకిరెడ్డి పల్లి గ్రామంలో ఒక్కటి, బోగారంలో ఒక్కటి చొప్పున వైన్ షాపులు ఉండేవి కానీ నేడు దమ్మాయి గూడ లో ఒక్కటి, అహ్మద్ గూడలో రెండు, నాగారంలో రెండు, కీసరలో ఒక్కటి, రాంపల్లి ఒక్కటి చొప్పున వైన్ టెండర్లు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దింతో ఇదే అదునుగా భావించిన బెల్ట్ నిర్వాహకులు సందిలో సడేమియాలుగా మారిపోయ్యారు.

**బెల్ట్ పై ఎక్సైజ్ శాఖ నో నజర్....**

గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే మా బెల్టులు తీరు మీ తోలు ఎండేస్తాం అంటూ వేదికలపై ఉపన్యాసాలు ఇస్తుంటారు ఎక్సైజ్ శాఖ అధికారులు. కానీ అవి వేదికలకే పరిమితంగా కనిపిస్తుంది. వారి లక్ష్యం నియంత్రణ కాదు మద్యం అమ్మకాలు పెంచడంలా మారిపోయింది. బోగారం మేయిన్ రోడ్డుకు అనుకోని పాఠశాల ఉంది, నిత్యం విద్యార్డులు అటుగా పాఠశాలకు వెళ్తుంటారు, సమీపంలో పలు హాస్టల్స్ ఉన్నాయి. అది కీసర – ఘట్ కేసర్ ప్రధాన రోడ్డు మూలమలుపు ఉందన్న సోయిలేకుండా బహిరంగంగా బెల్ట్ షాపులను నిర్వాహకులు నడిపిస్తుంటే మద్యం నియంత్రణ శాఖ ఎటుపోయినట్లు అని స్థానిక గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఫిర్యాదు రాగానే ఇదిగో మా పని తీరు చూడండి అంటూ జీపు వేసుకొని రాయ్ నా వచ్చే ఎక్సైజ్ అధికారులు మరుసటి రోజే దుకాణాలు తెరిస్తే ఎందుకు మౌనమో వారికి ఎం కావాలో అర్థం చేసుకోగలమని చర్చించుకుంటున్నారు.

**గుడిసెలో గొడవలు...పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు**

బోగారంలో బెల్ట్ షాపుల పుణ్యమాని అక్కడే ఏర్పాటు చేసుకున్న భోజన కేంద్రాలు( మందు బాబుల సిట్టింగ్) గుడిసెల్లో నిత్యం ఏదో ఒక్క గొడవ కావడం, తగిన మైకంలో మందుబాబులు తన్నుకోవడం జరుగుతుంది. బైక్, కారులో వచ్చే వారు ఇక్కడ లభించే మద్యం తాగి పక్కనే బెల్ట్ షాపు సమీపంలోని పాఠశాల విద్యార్థులను ఏడిపించిన సందర్భాలు అనేకం ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. బోగారంలో బెల్ట్ షాపు తొలగించాలని, గుడిసెల్లో మద్యం మత్తులో జరుగుతున్న గొడవలను నియంత్రిచాలని కోరుతూ గ్రామానికి చెందిన అబ్రబోయిన వెంకటేష్ ముదిరాజ్ ఎక్సైజ్ ఘట్ కేసర్ శాఖకు ఫిర్యాదు అందించారు.

**ఎక్సైజ్ సిఐ వివరణ...**

బోగారం గ్రామంలో ఎలాంటి మద్యం దుకాణం సర్కార్ ఏర్పాటు చేయలేదు. ఇక్కడ బెల్ట్ షాపు నడుపుతునట్లు సమాచారం లేదు. గ్రామస్థుల నుండి బోల్ట్ షాపులు నడుస్తున్నాయని దాంతో గుడిసెల్లో సిట్టింగ్, గొడవలు జరుగుతున్నాయని ఫిర్యాదు అందింది. చర్యలు తీసుకుంటాం.

వివరణ ఇలా ఉండగా నిత్యం ఘట్కేసర్ ఎక్సైజ్ శాఖ పోలీస్ బృందం వారి పరిధిలో తనిఖీలు చేస్తున్నట్లు లేక అంతా ఉత్తదేనా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. బోగారం బెల్ట్ నిర్వాహకులపై జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ ఎం చర్యలు తీసుకుంటారో వేచిచూద్దాం.

## గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు..

- **ముజాహిద్ పూర్ సర్పంచ్ చంద్రభూపాల్ రావు**



తాగునీటి పైప్ లైన్ వేయిస్తున్న సర్పంచ్ చంద్రభూపాల్ రావు

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 10):** గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని ముజాహిద్ పూర్ సర్పంచ్ చంద్రభూపాల్ రావు అన్నారు. వేసవి సమీపించడంతో గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తుగా పైపులు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాభివృద్ధికి గ్రామస్తులంతా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

- **అల్లాపూర్ సర్పంచ్ సివి బాలు నాయక్**



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ సివి బాలు

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 10):** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అల్లాపూర్ సర్పంచ్ సివి బాలు నాయక్ అన్నారు. మంగళవారం అల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు కందిస్తున్న మధ్యాహ్న భోజనానికి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు అందిస్తున్న భోజనం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అన్వర్, తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించాలి

*మొదటిపేజీ తరువాయి...*

కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఈనెల 12న నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంపై మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె. శ్రీదేవి, సెర్ప్ సీఈఓ దివ్య, ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ,... ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని, ప్రజలకు ఉత్తమ ఫలితాలు అందుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి పలుమార్లు పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలకు ప్రామాణికమైన సేవలు అందే విధంగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగేలా శిక్షణ ఉండాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12,700 గ్రామపంచాయతీలు, 110 మున్సిపల్ సంస్థలు ఉండగా, వీటిలో సుమారు 15 వేల మంది ప్రజాప్రతినిధులు ఉన్నట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమ ప్రారంభోత్సవానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను కూడా ఆహ్వానించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వేదిక వద్ద ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఇక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఫైళ్ల క్లియరెన్స్, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా కలెక్టర్లను రామకృష్ణరావు అభినందించారు. అలాగే కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లకు ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఆదేశించారు.

# నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం...



- 12వ వార్డు కౌన్సిలర్ కల్యాణ్‌కార్ దీలీప్‌కుమార్...
- వార్డులో లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాల పంపిణీ..
- హర్షం వ్యక్తం చేస్తున్న ఇండ్ల లబ్దిదారులు..



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్(మార్చి 10): నిరుపేదల సొంత ఇంటి కలల సౌధాన్ని నెరవే ర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని కౌన్సిలర్ కల్యాణ్‌కార్ దీలీప్‌కుమార్ అన్నారు. షాద్‌నగర్ మున్సిపల్ 12వ వార్డులో కౌన్సిలర్ దీలీప్‌కుమార్ డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారులకు ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా దీలీప్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నాం అని , అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అందిస్తామని, వార్డులో ఎమ్మెల్యే సహకారంతో మౌళిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని, వార్డులో సుమారు 21మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో విడతల వారిగా లబ్దిదారులను ఎంపిక చేసి డబుల్ ఇండ్ల పట్టాలను అందిస్తామని, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను గుర్తించి ఇండ్లను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత...

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పెంపొందించేందుకు కృషి చేయాలని కౌన్సిలర్ దీలీప్‌కుమార్ కోరారు. ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా వార్డులోని పలు వీధుల్లో పారిశుధ్య పనులను చేపట్టారు. పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ కాలనీ వాసులను చైతన్యపరిచారు. తడి పొడి చెత్తాలను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని సూచించారు. అందరి సహకారంతో వార్డులో పరిశుభ్రతను, పచ్చదనాన్ని పెంపొందించుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగనమోని సత్తయ్య, నందిగామ మల్లేష్, కిరణ్, సాయి, అప్సర్‌పాషా, వార్డు ఆఫీసర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు ఎంతోమందో అంత వాటా ఉండాలి



కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 10): బీసీలు ఎంత మందో అంత వాటా దక్కాలని బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి పల్నాటి యాదయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కందుకూరు డీప్యూటి తహసీల్దార్ శేఖర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ....బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.బీసీలు 50 శాతంపైన ఉన్న సమానమైన న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కే ంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు అన్ని విధాలుగా జనాభ ప్రాతిపధికంగా బడ్జెట్ కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 20 నుండి అంసెబ్లీ సమావేశాలలో ప్రవేశపెడుతున్న బీసీలకు 50 వేల కోట్ల రూపాయలు మంజూరు చేయాలన్నారు. జనగణనలో కులగణన చేపట్టాలని,బీసీలకు కూడా అట్రాసిటీ చట్టాన్ని వర్తింప చేయాలని కోరారు. బీసీలకు కేంద్ర మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బ్యాంక్‌తో సంబంధం లేకుండా వ్యాపారస్తులకు 10 లక్షలు రూపాయలు వ్యక్తిగత ఋణాలు అందించాలన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో నామినేటేడ్ పోస్టులలో కూడా 50 శాతం రిజర్వేషన్లు కేటాయించాలన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాల పిల్లలకు న్యాయమైన ఉచిత విద్య అందుబాటులోకి తేవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమం మండల అధ్యక్షులు బి.రామచంద్రయ్య, ఒత్తుల నర్సింహా, బి.నరేందర్,సీ.రవీందర్,ఆర్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాల నీటి బిల్లును మాఫీ చేయాలి



మణికొండ , మేజర్ న్యూస్ (మార్చి 10): మణికొండ డివిజన్‌లోని జలమండలి నూతన మేనేజర్ మజీద్‌ను మణికొండ మున్సిపల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి నాయకులతో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లోని నీటి సమస్యలను చర్చించడం జరిగింది. ఒకటేసారి ఐదు సంవత్సరాల నీటి బిల్లు వేయడం వల్ల ప్రజలు నీటి బిల్లును కట్టడానికి ఇబ్బంది పడుతున్నారని దినిని పూర్తిగా మాఫీ చేయాలని కొరారు. మణికొండ ఓల్డ్ విలేజ్ శివాజీ నగర్, కోటరాస్ శివపురి కాలనీలో క్యాన్ నెంబర్స్ కూడా అందరికి ఇవ్వాలని కొరారు. ఈ కార్యాక్రమంలో బిజెపి పార్టీ అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, జోన్నాడ సిద్దప్ప, చిలుకూరి బీరప్ప, జి. వినోద్, శివరాంరెడ్డి, రాజేశ్, రవిసాగర్, రమణ, ఓర్సుమధు, రాజేశ్, బి. శివకుమార్, ఏ.రాములు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండాల పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి10): చేవెళ్ల మండల పరిధిలోని గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు బండారి శైలజాఆగిరెడ్డి, మంగలి కళ్యాణియాదగిరి, గ్రామ సర్పంచ్ సతీమణి నక్క మాలతీరెడ్డి, వార్డు సభ్యులు ఈశ్వరీబాయి, అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, శివలీల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రెబేకాలను శాలువలతో సన్మానించారు. అనంతరం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. మహిళా విద్య కోసం చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.... చదువు జీవితంలో ఎంతో ముఖ్యమని, కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరాలని సూచించారు. 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ. 5వేలు, బహుమతి అందజేస్తానని ఆమె తెలిపారు.

## పంచాయతి కార్యదర్శుల పనితీరుపై డీపీవో ఆగ్రహం



కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 10): రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగ తి ప్రణాళికలో కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ పంచాయతీ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మండంలోని ముచ్చర్ల, కొత్తగూడ గ్రామ పంచాయతీలను అకస్మిక తనిఖీ చేశారు. ముచ్చర్లలో కంపోస్ట్ యార్డ్ నిర్వహణ సరిగా లేదని పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి నుండి తడిచెత్త, పొడి చెత్త చేకరించి డంపింగ్ యార్డుకు చేర్చాలని ఆదే శించారు. కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలో జాతీయ రహదారికి ఇరువైపుల చెత్తను తొలగించాలని, రోడ్డుపై ఉన్నటువంటి షాపులకు నోటీసులు అందించి చెత్త లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డు మీద మురుగు నీరు ఉండకుండా చర్యలు తీసుకోకుండా చూడాలని కార్యదర్శులకు ఆదేశించారు. ఆదేశాలు పాటించని యెడల వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరిత,ఎంపీవో గీత,సర్పంచ్‌లు పాడు, సువర్ణ పాల్గొన్నారు.

## యు.పి.ఎస్.సి ఉత్తీర్ణులు అయినవారికి శుభాకాంక్షలు



మణికొండ , మేజర్ న్యూస్ (మార్చి 10): ప్రతిష్టాత్మక యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీస్ పరీక్షల్లో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించినత వెలిమినేటి విక్రమ్‌సింహరెడ్డి, వెలిమినేటి విజయ్‌రెడ్డిని మంగళవారం మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ నాయకులతో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జితేందర్, లక్ష్మినారాయణ, కిరణ్‌కుమార్, తాజ్‌బాయ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోను కలిసిన రావులపల్లి సర్పంచ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి10): చేవెళ్ల ఆర్డీవో బాధ్యతలు చేపట్టిన పార్థసింహారెడ్డిని మంగళవారం రావులపల్లి గ్రామ సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పట్లోళ్ల నాగిరెడ్డి, మాజీ డైరెక్టర్ కేసారం నరేందర్, నాయకులు కుమార్, అంజన్ తదితరులు ఉన్నారు.

## 25శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలి

-పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రాజేష్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి10): విద్యాహక్కు చట్టం ప్రకారం 25శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలని పీడీఎస్‌యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రాజేష్ డిమాండ్ చేశారు. మంగళవారం చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం 6నుంచి 14సంవత్సరాల పిల్లలందరికి ఉచిత, నిర్భంద విద్యను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల పేద పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 25శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, సహాయ కార్యదర్శి ఆశోక్, సునీల్ ఉన్నారు.

## రంజాన్‌కు ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు



జల్ పల్లి, మేజర్ న్యూస్ మార్చ్ 10): మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలతో రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద ముస్లింలు నమాజ్ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయని బిఆర్‌ఎస్ పార్టీ జల్ పల్లి మైనారిటీ అధ్యక్షులు షేక్ అఫ్జల్ అన్నారు. జల్ పల్లి సర్కిల్ పరిధిలోని జల్ పల్లి,పహాడిషరీఫ్, వాదీఏ ముస్తఫా, కొత్త పేట్, మర్కజ్,ఈద్గాలలో జరుగుతున్న ఏర్పాట్లను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, శంషాబాద్ జోనల్ కమిషనర్, చంద్రకళ, డిప్యూటీ కమిషనర్ వెంకట్ రామ్, తో మాట్లాడి రంజాన్ పండుగ రోజూ ఈద్గాలలో ప్రార్ధనలకు వచ్చే ముస్లిం సోదరులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారన్నారు. జల్ పల్లి సర్కిల్ పరిధిలో రంజాన్ పండుగకు ముస్లింలు ఈద్గాల వద్ద నమాజ్ చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, మంచినీరు, రోడ్లకు మరమ్మత్తులు చేసేలా చూడాలని, అలాగే పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అధికారులను కోరారు.

## జీవనోపాధి కోల్పోయిన చిరువ్యాపారులు

- ప్రత్యామ్నాయం లేక భారంగా మారిన కుటుంబ పోషణ
- రోడ్డు విస్తరణ పేరుతో ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదు
- ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్



**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 10):** కొడంగల్ పట్టణంలో ఫుట్‌పాత్‌లపై, తోపుడు బండ్లపై చిన్న, చిన్న వ్యాపాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారులను కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డు విస్తరణ పేరుతో వారికి జీవనాధారం లేకుండా రోడ్డు పాలు చేసిందని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్ ఆరోపించారు. మంగళవారం ఆయన కొడంగల్‌లో చిరువ్యాపారులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గత 8 నెలల క్రితం అభివృద్ధి పనుల పేరుతో చిరువ్యాపారులకు ప్రత్నామ్నాయం చూపించకుండా పోలీసు బందోబస్తు మధ్య మున్సిపల్ అధికారులు రేకుల షెడ్లు, దుకాణాలను తొలగించారన్నారు. దీంతో జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో పడ్డాయన్నారు. చిరువ్యాపారులకు వేరే ప్రత్నామ్నాయ స్థలాన్ని చూపించకుండా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్నారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ తాను చెప్పిందే వేదంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిరు వ్యాపారులకు బస్టాండ్ ముందు కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో చిరువ్యాపారులకు అండగా ఎంఐఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇదీలా ఉండగా తాజాగా పన్నుల పేరుతో అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అభివృద్ధి పేరుతో మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో రోడ్లను ఇష్టారాజ్యంగా తవ్వి వదిలేశారన్నారు. డ్రైనేజీ పనులు అసంపూర్తిగా వదిలేసి రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మాణం చేపట్టడం సరైంది కాదన్నారు. కొడంగల్ అంబేద్కర్ చౌరస్తా విస్తరణ కాగితాలకే పరిమితమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ.సర్తాజ్‌హుసేన్, సయ్యద్ మహమూద్, ఎండీ.కబీర్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.షారూఖ్, ఎండీ.సలీం, ఎండీ,రఫీ, మణెమ్మ, మొహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ ట్రేడ్లకు రా మెటీరియల్ కొనుగోలు

- టెండర్లు ఆహ్వానం : ప్రిన్సిపాల్ వి.లలిత
- రూ.7.68 లక్షల వ్యయంతో ముడి సరుకుల కొనుగోలు
- ఈనెల 16 వరకు టెండర్ షెడ్యూల్ విక్రయం



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి, 10):** ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ) శామీర్‌పేటలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ ట్రేడ్లకు అవసరమైన ముడి సరుకులు కొనుగోలు చేయడానికి సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వి.లలిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం రూ.7,68,000 వ్యయంతో రా మెటీరియల్స్ కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు.అర్హత కలిగిన సంస్థలు లేదా సరఫరాదారులు సీల్డ్ టెండర్లను సమర్పించవచ్చని తెలిపారు. ఆసక్తి గల సరఫరాదారులు తమ టెండర్లను సీల్డ్ కవర్‌లో సమర్పించి నిర్దేశిత తేదీ, సమయాల్లో సంస్థ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. అవసరమైన రా మెటీరియల్ పూర్తి జాబితా ప్రిన్సిపాల్ కార్యాలయంలో లభిస్తుందని పేర్కొన్నారు. టెండర్ రేట్లు జీఎస్టీతో కలిపి ఇవ్వాలని, నాణ్యమైన మెటీరియల్ మాత్రమే అంగీకరించబడుతుందని స్పష్టం చేశారు. టెండర్ షెడ్యూల్ విక్రయం మంగళవారం నుంచి ఈనెల 16వ తేదీ వరకు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. సమయం పరిమితంగా ఉండటంతో రెండో శనివారం మరియు ఆదివారం రోజుల్లో కూడా టెండర్ షెడ్యూల్లు జారీ చేయబడతాయని పేర్కొన్నారు. నింపిన టెండర్ ఫారంలను మార్చి 17న ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు స్వీకరిస్తారు. టెండర్ ఫారంలను మార్చి 18న ఉదయం 11 గంటలకు తెరిచి టెండర్ రేట్లు ఖరారు చేయడానికి డిపిసి సమావేశం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ వి.లలిత తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9848081425, 9885644401 నంబర్లను సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.

# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పది

- కుటుంబం నుండి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటారు
- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



సమావేశంలో పాల్గొన్న మహిళలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 10):** సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని, కుటుంబం నుండి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటున్నారని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పేర్కొన్నారు.మంగళవారము మహిళా శిశుసంక్షేమ దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ - మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కలెక్టరేట్ లోని సమావేశము హాలు నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించికలెక్టర్ మాట్లాడుతూ మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం మహిళా దినోత్సవం. లాభం కోసం ఇవ్వండిఅనే థీమ్ తో ముందుకు వెళ్ళాలని ఉద్ఘాటించారు.మహిళల సాధికారతకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు విద్య, ఉపాధి, ఆరోగ్యం మరియు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు.సమాజంలో మహిళలకు గౌరవం, భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. మహిళల అభివృద్ధి ద్వారా సమాజం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. మహిళలు విద్యతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, లింగ వివక్షత పూర్తి స్థాయిలో రూపుమాపాలని, అన్నారు. లింగ వివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు పూనుకోవాలన్నారు. మన ఇంటి నుండే మార్పు ప్రారంభం కావాలన్నారు. ఆడపిల్లని వేరువేరుగా చూడకుండా ఇద్దరిని సమానంగా చూడాలన్నారు. ఇద్దరికి సమాన అవకాశాలు కల్పించాల్సిన అవశ్యతక ఉందన్నారు .మన తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలో గాను 13 మంది మహిళ కలెక్టర్లు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు . సమాజంలో పూర్తి స్థాయిలో లింగ వివక్షత రూపు మాపాలని, అప్పుడే నవ సమాజానికి నాంది పలుకుతుందన్నారు. యూపీఎస్సీ రిజల్ట్ లో కూడా మహిళలు ఎక్కువ శాతం ఉన్నారని, మహిళలు తలచుకుంటే ఏదైనా అవలీలగా చేయగలరని, అన్ని రంగాలలో రాణిస్తూ ముందుకు వెళుతున్నారని ముఖ్యంగా క్రీడార రంగంలో మహిళల పాత్ర అమోఘమని, భారత దేశంలో నే మహిళలు ఉన్నత స్తానంలో ఉండి గౌరవం దక్కించుకున్నారని,ఈ సందర్భంగా మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా పథకాలు అందుబాటులో ఉన్నాయని వాటిలో పోషన్ అభియాన్, మహిళా శక్తి ఉన్నాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, ఇతర ఉద్యోగులు మహిళా నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. ఒక కుటుంబంలో మహిళా మంచిగా ఉంటే ఆ కుటుంబం మంచిగా ఉంటుందని, సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో మరియు పాఠశాల స్థాయిలో మహిళల హక్కుల పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అంతకు ముందు అంతర్జాతీయ మహిళా దినోత్సవము సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కల్లెక్ట్రేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, మరియు హెల్త్ క్యాంప్ లను కలెక్టర్ సందర్శించారు. కంటి పరీక్షలు, గుండె జబ్బు నిపుణులు, చర్మ వ్యాది నిపుణులతో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు నుసందర్శించి ఇప్పటివరకు ఎంత మందికి చెక్ చేశారు. మందులు అందుబాటులో ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెక్ చేసుకున్న వారి పేర్లు రిజిస్టర్ లో నమోదు చేయాలనీ సంబంధిత డాక్టర్ లకు ఆదేశించారు.

ఈ సందర్భంగా బ్లడ్ డొనేషన్ చేసిన వారికీ సర్టిఫికేట్ లను అందజేశారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలకు గౌరవం మరియు సమాన అవకాశాలు లభించే సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నేటి తరం మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు మరియు రాజకీయ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ పురోగతిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారత అంటే స్త్రీలు తమ జీవిత నిర్ణయాలను తామే తీసుకునేలా, సామాజిక, ఆర్థిక, విద్యా మరియు రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు పొంది, స్వశక్తితో ఎదగాలని ఆకాంక్షించారు.మహిళా శక్తి అద్బు తమైనది. కుటుంబానికి వెన్నెముకగా ఉంటూ, సమాజ నిర్మాణంలో, దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర మరువలేనిది. చిన్నపిల్లలని సాకే అమ్మ నుండి, కుటుంబానికి అండగా నిలిచే భార్య, సోదరి, కుమార్తె వరకు మహిళ ప్రతి రూపంలోనూ ప్రేమాభిమానాలను పంచుతుందని తెలిపారు.అనంతరం వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న మహిళ అధికారులనువివిధ క్రీడలలో పాల్గొని గెలుపొందిన వారికీ మరియు ఉద్యోగులను మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ , అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, జిల్లా వైదాధికారి స్వర్ణ కుమారి, జిల్లా విద్యాధికారి రేణుక దేవి , డి పి ఆర్ ఓ చెన్నమ్మ ,మెప్మా పీడీ రవికుమార్ జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ సత్తార్ , మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అర్థ సుధాకర్ రెడ్డి, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్ కాంతారావు, , మెహరునిసా, సీనియర్ అసిస్టెంట్ రాములు , ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మున్సిపల్ మహిళా కౌన్సిలర్స్ ప్రభుత్వ, ఉపాధ్యాయులు, ఆర్టీసీ సిబ్బంది, డి సి పి యు సిబ్బంది, అంగన్వాడీ ఉద్యోగులు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు ఇతర మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు...విధులు... భాద్యతలపై...అవగాహణ కలిగి ఉండాలి

- అందుకే ఐదు రోజుల పాటు వార్డు సభ్యులకు అవగాహణ శిక్షణ
- గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల ప్రత్యేక పాత్ర
- ఎంపీడీఓ రతన్‌సింగ్




పెద్దేముల్‌లో ఏర్పాటు చేసిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో అవగాహణ కల్పిస్తున్న ట్రైనర్‌లు

**పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి -10) :** నిధులు ... విధులు ... భాద్యతలపై అవగాహణ కల్పించేందుకు తెలంగాణ పంచాయతి రాజ్ చట్టం 2018 యాక్టు ప్రకారం గ్రామ పంచాయతి వార్డు సభ్యులకు అవగాహణ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్ అన్నారు. మంగళవారం రెండవ రోజు మండల రైతు వేధిక, మండల పరిషత్, ఐకేపీ భవనంలో మూడు గ్రూపులుగా వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. గ్రామ పంచాయతీలల్లో గ్రామ అభివృద్ది పనులపై తీర్మాణం ఏలా చేయాలని, విధులు, భాద్యతలపై అవగాహణ కల్పించేందుకు ఐదు రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీఓ తెలియచేశారు. గ్రామ అభివృద్ధికి కేటాయించే నిధులను అవసరాలకు సక్రమంగా వినియోగించాల్సిన అవసరాన్ని వివరించారు. తడి- పోడి చెత్త పై అవగాహణ కలిగి ఉండాలన్నారు. డిజీటల్ పై శిక్షణ ఇచ్చారు. ఈ నెల 9 తేది నుండి ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ప్రతి గ్రామ పంచాయతి నుండి వార్డు సభ్యులు శిక్షణకు తప్పకుండా హజరుకావాలన్నారు. గ్రామ పంచాయతి చట్టం ప్రకారం తమకు ఉన్న హక్కులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ట్రైనర్ ఆఫ్ ట్రైనింగ్ (టీఓటి) అధికారులు రమేష్, కిషన్‌రెడ్డి, రేవన్‌గౌడ్, విజయరాణి, వెంకటయ్య, శ్రీనివాస్, మల్లేశ్ గౌడ్, నరేందర్‌రెడ్డి, రాంచెంద్రయ్య, వెంకటయ్యతో పాటు పలువురు ట్రైనర్‌లు వార్డు సభ్యులకు విధులు, వారి బాద్యతలపై శిక్షణ కల్పించారు. గ్రామ పంచాయతీల నుండి వార్డు సభ్యులు ప్రతి నిత్యం శిక్షణకు వచ్చేల పంచాయతి కార్యదర్శులు చుడాలన్నారు. గ్రామ పంచాయతీలు అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే విధులపై ముఖ్యంగా అవగాహణ కలిగి ఉండాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ అభివృద్ధి కోసం మంజురు చేస్తున్న నిధులు, ఏలా ఖర్చు పెట్టాలి, తీర్మాణం ఏలా చేయాలన్న దానిపై కూడ అవగాహణ కలిగి ఉండాలన్నారు. 2018 తెలంగాణ పంచాయతి రాజ్ యాక్టు ప్రకారం ప్రభుత్వం వార్డు సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు విధిగా వేయించాలి

## ఇర్విన్‌లో గాలికుంటువ్యాధి నివారణ టీకాలు పంపిణీని ప్రారంభించిన సర్పంచ్, ఉపసర్పంచ్‌లు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 10): పశుసంపదలో సోకే సీజనల్ వ్యాధుల నివారణతో పాటు వాటిలో రోగనిరోధకశక్తి పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ద్వారా ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేస్తున్నట్లు మాడ్గుల మండలం ఇర్విన్ సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్ గాదెమోని దళపతిగౌడ్‌లు అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు, పాడిరైతులు, పశువుల పెంపకందారులంతా సద్వినీయోగం చేసుకోవాలని వారు కోరారు. ఇర్విన్ పశువైద్యాధికారి శంకర్‌యాదవ్ పర్యవేక్షణలో జెవిఓ రాజరాములు నేతృత్వంలోని పశువైద్య బృందం ఆధ్వర్యంలో మంగళవారం ఇర్విన్‌లో ఆవులు, ఎద్దులు, గేదెలు, దున్నలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్ గాదెమోని దళపతిగౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై వార్డుసభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రైతులతో కలిసి టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ ఏప్రిల్ 9వరకు మండలవ్యాప్తంగా పశువైద్య బృందాలు నేరుగా గ్రామాలకు చేరుకొని పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేస్తున్నందున పశుపోశకులంతా ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెవిఓ రాజరాములు, వార్డుసభ్యులు పల్లేటి రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డు యాదయ్య, బొడ్డు శంకర్, సయ్యద్ సలీం, రహీం, బొలెమోని శ్రీకాంత్, మహేంద్రాచారి, గోపాలమిత్ర సొప్పరి రమేష్‌ముదిరాజ్, పశువైద్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇర్విన్ జి.పిలో ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 10):మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామపంచాయతిలో మంగళవారం పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 5వ రోజు గ్రామ సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్ గాదెమోని దళపతిగౌడ్‌ల ఆధ్వర్యంలో పంచాయతి కార్యదర్శి శ్రీశైలం పర్యవేక్షణలో గ్రామంలోని ప్రధాన రహదారులను పంచాయతి సిబ్బందిచే శుభ్రం చేయించడంతో పాటు కాలనీలలోని డ్రైనేజీలలో చెత్తను తొలగింపజేసి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పల్లెటి రాములు, కాంగ్రెస్ నాయకులు బొడ్డు యాదయ్య, బొడ్డు శంకర్, సూధిని శ్రీకాంత్‌రెడ్డి, పగడాల ధర్మ, సయ్యద్ సలీం, బొలెమోని శ్రీకాంత్, సురిగి శంకర్, బద్ది రమేష్, ఎరుకలి శ్రీనివాస్, పంచాయతి కారోబార్ షరీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.శ్రీనివాస్‌రావు



కందుకూరు, మేజర్‌న్యూస్(మార్చి 10): పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.శ్రీనివాస్‌రావు కోరారు. మంగళవారం మండలంలోని చిప్పలపల్లిలో విద్యారణ్య గోశాలలో పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా అధికారి అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ... ఇట్టి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా పనిచేయాలని సూచించారు. 125 ఆవులకు టీకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. 10 నుండి వచ్చేల 9 వరకు పలు గ్రామాలలో ఇట్టి కార్యక్రమం ఉటుందని దీనికి పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కందుకూరు పశువైద్యాధికారి డాక్టర్ దీప్తి, గోశాల నిర్వహకులు జగదీశ్వర శర్మ, విగ్నేశ్వర శర్మ, రవికిరణ్ శర్మ, జెవీవో వసంత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### –సర్పంచ్ గోటూరి రామచంద్రయ్యగౌడ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి10)ః గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సి బాధ్యత మనందరిపై ఉందని రావులపల్లి సర్పంచ్ గోటూరి రామచంద్రయ్యగౌడ్ అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామంలో పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించి పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాను శుభ్రపరిచారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాభివృద్దిలో గ్రామస్తుల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. చెత్తను ఇష్టానుసారంగా వేయకుండా చెత్త డబ్బాలో వేసి గ్రామ పంచాయతీ బండిలో వేయాలని సూచించారు.గ్రామం పరిశుభ్రంగా లేకపోతే రోగాల భారినపడే అవకాశం ఉంటుందన్నారు. 99రోజుల ప్రణాళికలో గ్రామస్తులంతా భాగస్వాములు కావాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ అనూషఅంజన్‌కుమార్,పంచాయతీ కార్యదర్శి లింగం, వార్డు సభ్యులు గోపాల్, జ్యోతివెంకటేశ్, మల్లేశ్వరీహన్మంత్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ నరేందర్, మాజీ ఉపసర్పంచ్ పట్నోళ్ల నాగిరెడ్డి, నాయకులు సత్యనారాయణ, కుమార్, యాదయ్య, యువకులు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం.. అధికారులపై వేటు

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 10) : విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పంచాయతీ అధికారులపై జిల్లా కలెక్టర్ కొరఢా ఝులిపించారు. ముగ్గురు గ్రామ పంచాయతీ అధికారులకు శోకాజు నోటీసు జారీ చేశారు. కాశిరెడ్డి గూడ, బూర్గుల గ్రామ పంచాయతీ కార్యదర్శులను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. డీపీవో తెలిపిన వివరాల ప్రకారం.. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగముగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీవో సురేష్‌మోహన్ ఫరూక్ నగర్ మండలంలోని కాశిరెడ్డి గూడ, బూర్గుల గ్రామ పంచాయతీ, ఫరూక్ నగర్ మండలంలో పర్యటించారు. ఆయా గ్రామ పంచాయతీలను సందర్శించి తనిఖీ చేశారు. ఈ తనిఖీలో బూర్గుల గ్రామ పంచాయతీలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు జరగలేవు. అధికారులు నిర్లక్ష్యంగా వహించారు. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమయ్యారు.గ్రామ పంచాయతీ కాశిరెడ్డి గూడలో రికార్డుల నిర్వహణ సక్రమముగా నిర్వహించకపోవడంతో కాశిరెడ్డిగూడ పంచాయతీ కార్యదర్శి కె.వాసవాచారి, అలాగే ఫరూక్ నగర్ మండలం బూర్గుల ఇంచార్జ్ గ్రామ పంచాయతీ కార్యదర్శిని విధుల నుండి సస్పెండ్ చేశారు. ఫరూక్ నగర్ మండలం మండల పంచాయతీ అధికారి ఓ.జయంత్ రెడ్డికి చార్జ్ మెమో జారీ చేయడం చేశారు. ఫరూక్‌నగర్ మండలం బూర్గుల పంచాయతీ కార్యదర్శి సరోజ అనుమతి లేకుండా సెలువులో వెళ్లడంతో పాటు రికార్డుల నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 10న నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో విధుల పట్ల నిర్లక్ష్యం వహించారు. ఉత్తర్వులు జారీ చేయడం జరిగినదని తెలియజేయడం జరిగినది. అదే విధంగా కందుకూరు మండలం ముచ్చర్ల, కొత్తగూడ, కందుకూర్ గ్రామ పంచాయతీ డీపీవో సంద ర్శించారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగాగ్రామ పంచాయతీ ముచ్చర్ల పంచాయతీలో పారిశుధ్య నిర్వహణలో తడి చెత్త-పొడి చెత్త నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఐ.ఇంద్ర సేనా రెడ్డి, గ్రామ పంచాయతీ కొత్తగూడ శ్రీహరి, కందుకూరు గ్రామ పంచాయతీ అధికారిసురేందర్ గౌడ్‌పై శోకాజు నోటీసులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి సురేషన్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉపసర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులుగా ఎగిరిశెట్టి నరేష్



కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 10): కందుకూరు మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా బాచుపల్లి ఉప సర్పంచ్ ఎగిరిశెట్టి నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మంగళవారం మండల కేంద్రంలోని శుభం కన్వెన్షన్ హాల్లో 35 గ్రామ పంచాయతీల ఉపసర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు నరేష్, గౌరవ అధ్యక్షులుగా ధన్నారం ఉప సర్పంచ్ మట్ట శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు లేమూర్ ఉప సర్పంచ్ ఇమ్మిడి జంగయ్య, తేజనాయక్,ప్రధానకార్యదర్శి టి.కృష్ణ, డి.శివశంకర్,సంయుక్త కార్యదర్శి దేరంగుల నవీన్,లావణ్య ప్రవీణ్ లను ఎన్నుకున్నారు.సందర్భంగా నరేష్ మాట్లాడుతూ... ఉపసర్పంచ్ సమస్యలపై పోరాడుతానని ప్రభుత్వ ద్వారా అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేయాలని,గ్రామ అభివృద్ధిలో ఉప సర్పంచ్‌ల పాత్ర ఉండాలని సూచించారు. ఉపసర్పంచ్ సమస్యలపై నిరంతరం పోరాడుతానని తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని 35 గ్రామాల ఉపర్పంచ్‌లు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అమెజాన్ సంస్థ సహకారం మరువలేనిది

### ★సర్పంచ్ బొక్క సువర్ణ అంజిరెడ్డి




కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 10): అమెజాన్ వెబ్ సర్వీస్ గ్రామంలో సామాజిక అభివృద్ధికి సహకారం మరువలేనిదని సర్పంచ్ బొక్క సువర్ణ అంజిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తగూడలో అమెజాన్ సహాకాంతో అంగన్వాడీ భవనానికి అమెజాన్ సీఎస్ఆర్ మేనేజర్ తాతాజీ, ప్రాజెక్ట్ మేనేజర్ సురేష్,సీడీపీవో శాంతి శ్రీ, అంగన్‌వాడీ టీచర్ సరస్వతీ, మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి,ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... అంగన్వాడీ భవన నిర్మాణం వలన గర్భిణీ స్త్రీలకు,చిన్నారులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టాలని కోరుతూ అమెజాన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, యువకులు,నాయకులు పాల్గొన్నారు.

# బాలికలు చదువులో ముందుండి అన్నిరంగాల్లో రాణించాలి

- జిల్లా కలెక్టర్ మను చౌదరి
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాలికలకు 100 సైకిళ్ల పంపిణీ





బాలికలకు సైకిల్ లని పంపిణీ చేస్తున్న కలెక్టర్, సంబదిత అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి, 10):** బాలికలు చదువులో ముందుండి భవిష్యత్తులో అన్నిరంగాల్లో రాణించాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బాలికలకు ఉచితంగా 100 సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశపు మందిరంలో నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ వందశాతం హాజరు కలిగిన బాలికలకు ఈ సైకిళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం 21 మంది విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. ఈ సదుపాయం బాలికలు చదువులో మరింత ముందుకు సాగేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్, జిల్లా విద్యాశాఖాధికారి ఐ. విజయ కుమారి, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లికి ముందు హెచ్‌పీఎల్‌సీ పరీక్షతో తలసేమియా నివారణ సాధ్యం

- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్
- మల్కాజ్‌గిరి ఏరియా ఆసుపత్రిలో అవగాహన నివారణ కార్యక్రమం ప్రారంభం



మల్కాజ్‌గిరి ఏరియా ఆసుపత్రిలో అవగాహన నివారణ కార్యక్రమం ప్రారంభంలో అదనపు కలెక్టర్, కమిషనర్ తదితరులు.



కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 10):** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులు మరియు రక్తహీనతపై అవగాహన పెంపు, ముందస్తు పరీక్షల ద్వారా నివారణ లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం మల్కాజ్‌గిరి టీవీవీపీ ఏరియా ఆసుపత్రిలో ప్రారంభించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖతో కలిసి బ్లడ్ వారియర్స్ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ,.. తలసేమియా వంటి రక్త సంబంధిత వ్యాధులను ముందస్తు అవగాహన, పరీక్షల ద్వారా నివారించవచ్చని తెలిపారు. ముఖ్యంగా పెళ్లికి ముందు యువత హెచ్‌పీఎల్‌సీ పరీక్ష చేయించుకోవడం ద్వారా ఈ సమస్యను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. అందరికీ ఆదర్శంగా తాను కూడా ఈ పరీక్ష చేయించుకుంటానని పేర్కొన్నారు. ఉప్పల్ మున్సిపల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా మాట్లాడుతూ,... తలసేమియా మేజర్‌తో పుట్టిన పిల్లలకు జీవితాంతం చికిత్స అవసరమవుతుందని తెలిపారు. అలాంటి పిల్లలకు సాధారణంగా ప్రతి 15?20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సి ఉంటుందని చెప్పారు. ఒక రోగి జీవితకాల చికిత్స ఖర్చు సుమారు రూ.1.5 కోట్ల వరకు చేరవచ్చని, దీనివల్ల కుటుంబాలపై మానసిక, ఆర్థిక భారం పెరుగుతుందని పేర్కొన్నారు. వైద్య నిపుణుల వివరాల ప్రకారం దేశంలో సుమారు 3?4 శాతం మంది తలసేమియా క్యారియర్లు ఉన్నారు. ఇద్దరు క్యారియర్లు పెళ్లి చేసుకుంటే 25 శాతం అవకాశం పిల్లలు తలసేమియా మేజర్‌తో పుట్టే ప్రమాదం ఉందని తెలిపారు. అయితే పెళ్లికి ముందు హెచ్‌పీఎల్‌సీ రక్త పరీక్ష చేయించుకోవడం ద్వారా ఈ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిపాలన, బ్లడ్ వారియర్స్ ఫౌండేషన్, తపాడియా డయాగ్నస్టిక్స్ భాగస్వామ్యంతో ప్రారంభించగా హెచ్‌బీఎల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ సీఎస్సార్ ద్వారా సహకారం అందించింది. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని టీవీవీపీ ఆసుపత్రులు, పీహెచ్‌సీలు, కళాశాలలు మరియు సమాజ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా 18 నుంచి 40 సంవత్సరాల మధ్య యువతపై ప్రత్యేక దృష్టి సారించి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే స్వయం సహాయక సంఘాలు, శానిటరీ కార్మికులు, ఆశా వర్కర్లు, ఆరోగ్య శాఖ నెట్‌వర్క్ సహకారంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా స్థాయి నివారణ మోడల్‌ను అభివృద్ధి చేసి తరువాత తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వసంత కుమారి, డీసీహెచ్ఎస్ టీవీవీపీ డాక్టర్ సునీత, సీనియర్ హీమాటోపాథాలజిస్ట్ డాక్టర్ గాయత్రి, డాక్టర్ రాధేశ్యామ్ తపాడియా, హెచ్‌బీఎల్ ఇంజనీరింగ్ సీఎస్ హెడ్ ఆర్ హనూష్ సూరపనేని, జీజీహెచ్ ఇన్‌చార్జ్ డాక్టర్ ఖాదిర్, బ్లడ్ వారియర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సందీప్, కృష్ణ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో ధూమ్ ధామ్‌గా శ్రీనివాస్ రెడ్డి బర్త్ డే వేడుకలు

- ఎక్కడ చూసిన బుయ్యని బర్త్ డే సంబరాలు
- వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పలువురు నేతలు



**తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 10):** తాండూరు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్ బి ఓ ఎల్ ఫ్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం నాడు తాండూరు లో ఘనంగా జరుపుకున్నారు. కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు, బందు మిత్రులు, స్నేహితుల మా ధ్యలో ఈ వేడుకలను ధూమ్ ధామ్ గా ఏర్పాటు చేశారు తాండూరు టౌన్ లోని శ్రీనివాస్ రెడ్డి నివాసంతో పాటు వివిధ చోట్ల పార్టీ నేతలు బర్డే వేడుకలు జరుపుకున్నారు ఈ వేడుకలకుశ్రీనివాస్ రెడ్డి సోదరుడైనా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. పలువురు ప్రజాప్రతినిధులు. పార్టీ నేతలతో కలిసి హాజరైనారు సోదరుడై న శ్రీనివాస్ రెడ్డి చేత కేక్ కట్ చెహించి బర్త్ డే విశేష్ చెప్పారు శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా తాండూరు లో నలుమూలల ఎక్కడ చూసిన పెద్ద మొత్తం లో బర్త్ డే బ్యానర్లు, కటౌట్ లు కట్టారు కాంగ్రెస్ పార్టీ నేతలు, శ్రీనివాస్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో కాటౌట్స్ కట్టి హంగామా చేశారు తన జన్మదిన వేడుకలకు హాజరైన వారికి బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ధన్యవాదములు చెప్పారు ఈ వేడుకల్లో మున్సిపల్ చేర్పర్సన్ శ్రీమతి నీరజ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చెర్మన్ పట్లోళ్ల నర్సిములు, నేతలు రవి గౌడ్, సురేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, వికాస్ (పంతులు )మల్లేశం, అజయ్ ప్రసాద్, తో పాటు వివిధమండలాలకు చెందిన నేతలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధ్యానం ద్వారా ప్రశాంతత – మంచి ఆరోగ్యం





**దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 10):** ప్రతిరోజు ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ధ్యాన, శాకాహార ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి అన్నారు. శ్వాస మీద ధ్యాస అనే ధ్యానంతో తలనొప్పి నుంచి క్యాన్సర్ వరకు ఉండే ఎలాంటి రుగ్మతలైనా నయం చేసుకోవచ్చని ఆయన అన్నారు. మంగళవారం నాడు దోమ మండల పరిధిలోని కిష్టాపూర్, బ్రాహ్మణపల్లి పెద్దతండా, లింగన్ పల్లి, ఎల్లారెడ్డిపల్లి, ఉదన్ రావు పల్లి, గ్రామాలలో ప్రజలకు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ధ్యానంపై అవగాహన కల్పించారు. ప్రతిరోజు ఎవరి వయసు ఎంత ఉంటుందో అన్ని నిమిషాలు ధ్యానం చేయడం వల్ల బిపి షుగర్ గుండె జబ్బులు కిడ్నీ సంబంధిత వ్యాధులను సైతం తగ్గించుకోవచ్చని వారు అన్నారు. విద్యార్థులు ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రత బుద్ధి కుశలత జ్ఞాపకశక్తి మెరుగు పడుతుందని వారు అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు వ్యాధులు రాకుండా ధ్యానం ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తమ పిల్లల చేత రోజు 15 నిమిషాలు ధ్యానం చేయడం ఒక దినచర్యగా అలవాటు చేయాలని బంగ్లా ఆంజనేయ రెడ్డి, బన్నూరి నారాయణలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్లు బాలకృష్ణారెడ్డి, గుండం శైలజ,సుభద్ర, చెన్నయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక’లో అందరూ భాగస్వాములు కావాలి

- గ్రామ సర్పంచ్ నీరటి లక్ష్మీ శ్రీనివాస్



**ధారూర్ మేజర్ న్యూస్ (మార్చి 10):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక’లో అందరూ భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ నీరటి లక్ష్మీ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నాగారం గ్రామం లో ప్రగతి ప్రణాళిక చర్యలలో భాగంగా గ్రామ సర్పంచ్ నీరటి లక్ష్మీ శ్రీనివాస్ స్వయంగా పారిశుద్య కార్మికులతో కలిసి శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. సిబ్బందికి ప్రోత్సాహకరంగా గ్రామ ఉప సర్పంచ్ గ్రామ ప్రజలు చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి ఆడంబరాలకు వెళ్లకుండా స్వయంగా ఆడుతూ పాడుతూ శ్రమదానం,చేయడంతో ప్రగతి ప్రణాళిక చర్యల కార్యక్రమాని, నాగారం గ్రామంలో. 99 రోజుల కార్యక్రమన్ని స్థానికులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వివిధ వార్డు పారిశుద్ధ్య కార్యక్రమాలు, వీధి దీపాలు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా పనులను తనతో సహా అందరూ పర్యవేక్షించాలని,పలువురు అధికారులకు,సిబ్బందికి సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో గ్రామ సిబ్బంది సభ్యులు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రహదారులపై చెత్త పేరుకుపోకుండా చూడాలని,డ్రైనేజీ కాలువల్లో మట్టిని ఎప్పటికప్పుడు తొలగించాలని, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింబు, ఎంపీఓ షఫీ ఉల్లా ఖాన్,ఉప సర్పంచ్ ఏనుగుల శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి కృష్ణ,గ్రామ పెద్దలు గ్రామ పంచాయతీ సిబ్బంది వార్డ్ సభ్యులు,గ్రామ యువకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్న తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

## షాబాద్ తహసిల్దార్‌పై ప్రజాభవన్‌లో మాచన్‌పల్లి వాసి ఫిర్యాదు

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 10) : అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్న షాబాద్ తహసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలని మాచన్‌పల్లికి చెందిన మోముల సుధాకర్‌రెడ్డి ప్రజాభవన్‌లో అధికారులకు ఫిర్యాదు చేశారు. దీని ప్రతులను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఆర్డీవోలకు సమర్పించారు. ఔటర్ రింగు రోడ్డు నుంచి నాచారం వరకు ఎన్‌హెచ్-167 ఎన్ పై 81 కిలో మీటర్ల పొడవున రేడియల్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా షాబాద్ మండలం మాచన్‌పల్లి గ్రామంలో 45-04 ఎకరాల భూమి అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు మాచన్‌పల్లిలో ప్రాజెక్టు ఫేజ్-2 కోసం భూ సేకరణకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌లో నిర్ధేశించిన సర్వే నెంబర్ల భూముల విక్రయాన్ని నిషేదించడం జరిగిందన్నారు. కానీ.. షాబాద్ మండల తహసీల్దార్ ఉద్దేశ్య పూర్వకంగా అక్రమంగా రిజయల్ ఎస్టేట్ సంస్థకు ఇటీవల రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా హద్దులు మార్పు చేస్తూ స్థానిక రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నట్లు చెప్పారు. ఈ వ్యవహారాంలో రైతులకు మధ్య గొడవలు జరుగుతున్నట్లు ఆరోపించారు. ఈ విషయంలో తహసీల్దార్‌ను ప్రశ్నిస్తే స్థానిక పోలీసులు జోక్యం చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు, కేసు పెట్టి అరెస్ట్ చేస్తామని, జైలుకు పంపుతామని బెదిరిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రాజెక్టుకు స్థానిక తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, పోలీసులు భంగం కలిగించే కుట్ర చేస్తున్నట్లు చెప్పారు. వెంటనే విషయంలో జోక్యం చేసుకుని తహసీల్దారు ఉద్దేశ్యపూర్వకంగా చేసిన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని రహదారి ప్రాజెక్టుకు అడ్డంకులు లేకుండా చూడాలని కోరారు.



# పాఠశాలకు తాళం వేసి విద్యార్థుల నిరసన...

▶▶ స్కూల్‌కు రాని హెచ్ఎం మాకొద్దు... ▶▶ మా భవిష్యత్తుకు బాధ్యులెవ్వరు సర్పంచ్ ఇంటికి విద్యార్థులు..



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్(మార్చి10): పాఠశాలకు తాళం వేసి విద్యార్థులు నిరసన చేపట్టారు. మండల పరిధిలోని విఠ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడు నిర్లక్ష్య విధులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం పాఠశాలకు తాళం వేసి గ్రామ సర్పంచ్ ఇంటికి చేరారు. స్కూల్ కు రాని సార్.. మమల్ని పట్టించుకోని సారు మాకొద్దు... మాభవిష్యత్తుకు బాధ్యులెవరు అంటూ గ్రామ సర్పంచ్ ఎదుట గోడు వెలబోసుకున్నారు. గత రెండు నెలలుగా పాఠశాలకు సారు రావడం లేదని, తమకు ఇంగ్లీష్ చెప్పాల్సి ఉందని, వార్షిక పరీక్షలు సమీపిస్తున్న ఇంకా సబ్జెక్టు పూర్తి కాలేదని ఇలా అయితే ఎలా అంటూ మండల విద్యాధికారికి ఫోన్‌లో సంభాషించారు. సదరు అధికారి మాత్రం మీ సార్‌కి మరో పని ఉందని త్వరలో వస్తారని చెప్పడం పట్ల విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు ఆయనతో పని ఉంటే మీ వద్దే ఉంచుకోండి. మాకు పాఠాలు చెప్పే సార్‌ని పంపిచండి అంటూ వేడుకున్నారు. మా పిల్లల్ని ప్రైవేటు బడుల్లో చదివించే స్తోమత లేకే ఇక్కడ చదివిస్తున్నాం.. ప్రభుత్వం కూడ ఇక్కడే చదవండి అంటూ అనేక కార్యక్రమాలు చేపడుతుంటే ఇలాంటి వ్యవహారాల వల్ల వచ్చే ఇబ్బందులపై తల్లిదండ్రులు ఆందోళ వ్యక్తం చేస్తున్నారు. తరచూ విధుల పట్ల అలసత్వం వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే మరోకరిని నియమించి విద్యార్థుల భవిష్యత్తు పట్ల దృష్టి సారించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎంఈఓ మనోహర్‌కి వినతి పత్రం అందజేశారు. పాఠశాలకు రాని హెచ్ఎం రవికుమార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుళ జీవితాలతో చెటగాటం ఆడుతున్న చర్యలు సహించబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, బన్ని, చెర్రీ తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-మున్సిపల్ చైర్‌పర్సన్ సమతావెంకట్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి10)ః పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణలో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో మున్సిపల్ కమిషనర్ వెంకటేశంతో కలిసి చెత్తాచెదారంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. వీధుల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తా వేయకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్‌చైర్మెన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజాఆగిరెడ్డి, కుర్వ మంగమ్మమల్లేష్, వార్డు ప్రజలు, నాయకులు ఉన్నారు.

# అనుమతులు లేకుండానే ఐచర్ షోరూం నిర్మాణం

▶▶ ఎల్లంపేటలో అక్రమ కట్టడంపై విమర్శలు ▶▶ జాతీయ రహదారి పక్కనే నిర్మాణం ▶▶ అధికార యంత్రాంగం మౌనం పై ప్రజల్లో ఆగ్రహం




మేడ్చల్, మేజర్ న్యూస్, (మార్చి 10)ః మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండానే భారీగా అక్రమ నిర్మాణం కొనసాగుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎల్లంపేట గ్రామ పరిధిలో జాతీయ రహదారిని ఆనుకుని ఐచర్ షోరూం నిర్మాణాన్ని ఎలాంటి అనుమతులు తీసుకోకుండా చేపడుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. మున్సిపాలిటీ లేదా హెచ్ఎండీఏ నుండి అనుమతులు పొందకుండా ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ నిర్మాణం కొనసాగుతుండటంతో ప్రభుత్వ ఖజానాకు చేరవలసిన ఆదాయానికి భారీ నష్టం కలుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకుండి పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారిని ఆనుకుని నిర్మాణం జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఎల్లంపేట మున్సిపాలిటీలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్నా అనుమతులు అవసరం లేదనే విధంగా పరిస్థితి మారిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. రాజకీయ నాయకుల అండదండలు, కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో గ్రామ పంచాయతీ వ్యవస్థ ఉండడం, ప్రస్తుతం రెగ్యులర్ టీపీవో లేకపోవడం, పాత అధికారుల నిర్లక్ష్యం వంటి కారణాలతో మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు పెరుగుతోందనే వాదనలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# క్రీడలతో యువతకు శారీరక మానసిక దృఢత్వం : చామకూర భద్రా రెడ్డి

★ మల్లారెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు






ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 10)ః యువత శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ చామకూర భద్రా రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని వెంకటాద్రి టౌన్‌షిప్ సెంట్రల్ క్రికెట్ గ్రౌండ్‌లో మాజీ కార్మిక శాఖ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకుడు, ఎస్.వై.ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పిర్జాదీగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, సామల సందీప్ రెడ్డితో కలిసి భద్రా రెడ్డి క్రీడాకారులతో కరచలనం చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం ప్రతీకాత్మకంగా బ్యాటింగ్ చేసి క్రికెట్ ఆడి అక్కడున్న వారిని అలరించారు. ఈ టోర్నమెంట్‌లో విజేత జట్టుకు రూ.1,11,111 నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూ.55,555 నగదు బహుమతితో పాటు క్రీడాకారులకు వివిధ రకాల బహుమతులు, ట్రోఫీలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భద్రా రెడ్డి మాట్లాడుతూ క్రీడలు యువతను ఒకే వేదికపైకి తీసుకువచ్చి స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా కలిగిస్తాయని చెప్పారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు నాగులపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మాజీ సర్పంచులు కొంతం వెంకట్ రెడ్డి, ఓరుగంటి వెంకటేష్ గౌడ్, వంగూరి శివశంకర్, మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వీ రవీందర్ గౌడ్, బండారి అంజనేయులు గౌడ్, నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి, అబ్బవతిని నర్సింహా, సామల బుచ్చిరెడ్డి, నర్రి కాశయ్య, కోళ్ల యాదగిరి, బొడిగె శ్రీనివాస్ గౌడ్, యరుకల దుర్గరాజ్ గౌడ్, నీరుడి శ్రీనివాస్, మేకల నర్సింగ్ రావు, కందుల నవీన్ కుమార్ తదితరులు, క్రీడాకారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాండూరు ప్రాంతం అభివృద్ధి కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- ఈ ప్రాంతం అభివృద్ధి కోసం ఎన్ని నిదులైన తెస్తా..
- తాండూరు ప్రాంతం అభివృద్దే నా ద్యేయం
- ఎమ్మెల్యేమనోహర్ రెడ్డి వెల్లడి


సమావేశం లో పాల్గొన్న అధికారులు


సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

**తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 10):** తాండూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎన్ని నిదులైన తెస్తా అని, ఈ ప్రాంతం అభివృద్దే తమ ద్యేయం అని, అభివృద్ధి కోసం అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నాడు నియోజకవర్గం స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సాధన కొరకు అందరూ ముందుకు రావాలి అని పేర్కొన్నారు. 99రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలి అని చెప్పారు. క్షేత్ర స్థాయిలో వివిధ అభివృద్ధి పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం పూర్తి ఐన వాటికీ ప్రారంభోత్స వాలఏర్పాట్లు చేయాలి అని, ఇప్పటి వరకు గ్రావిండింగ్ పూర్తి కానీ ఇళ్ల లిస్ట్ లు తయారు చేసి నివేదికలు ఇవ్వాలి అని ఎమ్మెల్యే బుయ్యని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద ప్రతి మండలానికి పెద్ద మొత్తంలో నిధులు వచ్చాయి అని, వాటి పనులు త్వరగా పూర్తి చేయాలి అని, అవసరం ఉన్న ప్రాంతాలకు మరిన్ని పనులు పెడదాం అని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణాల విషయం లో హౌసింగ్ అధికారులు, ఎంపీడీఓ లు మరింత వేగం పెంచాలి అని ఎమ్మెల్యే అన్నారు వివిధశాఖల అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి అని అన్నారు. ఎక్కడ కూడా మంచి నీటి సమస్య రాకుండా చూడాలి అని, ప్రస్తుతం ఎండాకాలం కావడం తో అధికారులు జాగ్రత్త గా మేలుగాలి అని పేర్కొన్నారు. కరెంట్ సమస్య లు కూడా రాకుండా చూడాలి అని చెప్పారు ఏదైనా సమస్య లు ఉంటే తమ దృష్టికి తేవాలి అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తాండూరు ఆర్డీఓ అనిత, మున్సిపల్ చేర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చెర్మన్ పట్లోళ్ల నర్సిములు, నేతలు రవి గౌడ్, బాల్ రెడ్డి, తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎల్లంపేట మున్సిపాలిటీలో పడకేసిన పారిశుధ్యం

- చెత్తాచెదారం గుట్టలు, ఫాగింగ్ లేక దోమల బెడద



డబుల్ పూర్ గ్రామంలోని కుడి చెరువులో చెత్తాచెదారం


ఎల్లంపేటలోని పెద్ద చెరువు వద్ద చెత్తాచెదారం

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 10):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని స్థానికులు విమర్శిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో చెత్తాచెదారం ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన చెత్త గుట్టలు పేరుకుపోవడం, వీధులపై మొరుగు పారడం వల్ల తీవ్ర అసౌకర్యం కలుగుతోందని స్థానికులు చెబుతున్నారు. మూడు నెలలుగా ఫాగింగ్ చేయకపోవడం, ఎక్కడా బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. మున్సిపాలిటీలో శానిటేషన్ విభాగం ఉన్నప్పటికీ పారిశుధ్య నిర్వహణపై ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. చెత్త సేకరణను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంతో పరిస్థితి మరింత దిగజారిందని, ప్రతి ఇంటిపై నెలకు రూ.100 నుంచి రూ.200 వరకు అదనపు భారం పడుతోందని పేర్కొన్నారు. గతంలో గ్రామపంచాయతీ పరిధిలో చెత్త సేకరణ కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి కొనుగోలు చేసిన వాహనాలు ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయో తెలియదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వార్డు అధికారులకు గ్రామాల బాధ్యతలు అప్పగించినప్పటికీ క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వారానికి ఒక్కసారి కూడా గ్రామాలను సందర్శించకపోవడంతో సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సరిగా అందడం లేదని, మరికొన్ని చోట్ల వీధి దీపాలు సరిగా పనిచేయకపోవడంతో రాత్రివేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు అందుబాటులో లేకపోవడంతో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లంపేట మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణను వెంటనే మెరుగుపరచాలని, చెత్తాచెదారం తొలగించి ఫాగింగ్, బ్లీచింగ్ కార్యక్రమాలు చేపట్టాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# విద్యార్థులు శ్రద్ధతో పరీక్షలు వ్రాయాలి

- ఏఎంసీ చైర్మన్ నర్సిములు యాదవ్
- విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను అందజేసిన జెర్రి పోతుల నర్సిములు


విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ నర్సిములు యాదవ్

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 10):** మూడు చింతల పల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెర్రిపోతుల నర్సిములు పంపిణీ జేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ లు హాజరై వారు మాట్లాడుతూ... విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు అందచేసిన జెర్రి పోతుల నర్సిములు ను అభినందించారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్షల్లో ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు రూ. 5016 ల నగదు ఇస్తానని జెర్రి పోతుల నర్సిములు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్,నాయకులు హరిబాబు, గుర్రం బస్వా రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జె. వెంకటేష్, మేడిపల్లి రాజు, రత్నాల మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిత్ర పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- 40 ఖాళీల భర్తీకి డీఎంహెచ్ఓ డా. సి. ఉమా గౌరి ప్రకటన



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి, 10):** ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి ఫీల్డ్ ఆపరేషన్స్‌లో ఖాళీగా ఉన్న ఆరోగ్య మిత్ర పోస్టులను భర్తీ చేయనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిణి డా. సి. ఉమా గౌరి తెలిపారు. అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులను హైదరాబాద్‌లోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, సనత్‌నగర్‌లో విధులు నిర్వహించేందుకు నియమించనున్నట్లు ఆమె ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. ఈ నియామకాలు ఔట్‌సోర్సింగ్ విధానంలో జరగనున్నాయని తెలిపారు. మొత్తం 40 ఆరోగ్య మిత్ర పోస్టులు భర్తీ చేయనున్నారు. అభ్యర్థులు గ్రాడ్యుయేషన్‌తో పాటు డీసీఏ అర్హత కలిగి ఉండాలని, కనీసం రెండేళ్ల అనుభవం అవసరమని వివరించారు. ఈ పోస్టులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థానిక అభ్యర్థులు మాత్రమే అర్హులు అని స్పష్టం చేశారు. అర్హత గల అభ్యర్థులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://medchal-malkajgiri.telangana.gov.in నుండి దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

పూర్తి చేసిన దరఖాస్తులను మార్చి 11, 12, 13 మరియు 16 తేదీలలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో దరఖాస్తులను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం లో సమర్పించాలని పేర్కొన్నారు.

దరఖాస్తు ఫారమ్‌తో పాటు విద్యార్హతలు, అనుభవానికి సంబంధించిన సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు మరియు రూ.500 డిమాండ్ డ్రాఫ్ట్‌ను ఀఖఈజీట్టటజీచ్టి క్ఛీజీఛ్చిఋజూ – ఏ్ఛిఝ్టజి ్ఞజజజీఛ్చీట, క్ఛీఛిఝ్చిఋజూఀ క్ఛిఋజూఝ్ఝజజీటజీ ఈజీట్టటజీచ్టి పేరిట జతచేసి సమర్పించాలని డీఎంహెచ్ఓ డా. సి. ఉమా గౌరి తెలిపారు. అర్హత గల స్థానిక అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

## ఆర్ బీ ఓ ఎల్ ప్యాక్టరీ ఉద్యోగస్థుల మధ్య ఘనంగా బుయ్యని బర్త్ డే వేడుకలు

- బుయ్యని కి బర్త్ డే విషెస్ చెప్పిన ఉద్యోగస్థులు



**తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 10):** తాండూరు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్ బీ ఓ ఎల్ ప్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు తాండూరు నియోజకవర్గం యాలాల మండలం లోని జక్కెపల్లి గ్రామం దగ్గర గల ఆర్ బీ ఓ ఎల్ ప్యాక్టరిలో, ఆ ప్యాక్టరికీ చెందిన ఉద్యోగస్థులు ఈ జన్మదిన వేడుకలను నిర్వహించారు ఉద్యోగస్థుల మధ్య బుయ్యని బర్త్ డే వేడుకలు జరిగాయి శ్రీనివాస్ రెడ్డి చేత కేక్ కట్ చెహించి బర్త్ డే విశేష్ చెప్పారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి నీ, ఆయన సతీమణి ఐన సరళ రెడ్డి లను ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గొడుగోనిపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ గుజ్జ దశరథ్ రెడ్డి



**దోమ, మేజర్ న్యూస్ (మార్చి 10):** దోమ మండల పరిధిలో ని గొడుగోనిపల్లి గ్రామం లో ఎన్. ఆర్. జి. ఎస్. క్రింద 5,00,000 రూపాయలతో సీసీ రోడ్డు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ గుజ్జ గుజదశరథ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెనశెట్టి భీమయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ గుజ్జ రాజశేఖర్ రెడ్డి,వార్డ్ సభ్యులు చెక్కలి గోపాల్, ఎర్ర లలిత, హరిజన వెంకటమ్మ, గ్రామ పెద్దలు మహిళా సంఘాల సభ్యురాలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లు పంపిణీ

**★విద్యార్థులకు తోడ్పాటునిచ్చిన యూత్ కాంగ్రెస్ తాలుకా నాయకుడు అభినవ్‌రెడ్డిని అభినందించిన ఇర్విన్ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు**




మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 10): మాడ్గుల మండలం ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవతరగతి విద్యార్థినీ, విద్యార్థులకు యువజన కాంగ్రెస్ తాలుకా నాయకులు అభినవ్‌రెడ్డి పరీక్షా ప్యాడ్లు, పెన్నులతో కూడిన కిట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు మంగళవారం గ్రామ సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి అభినవ్‌రెడ్డి విద్యార్థులకు పరీక్షా కిట్లను అందజేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తోడ్పాటునిచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకుడిని సర్పంచ్ కోటయ్య, ఉపసర్పంచ్ దళపతిగౌడ్‌లు అభినందించి మాట్లాడుతూ విద్యార్థులంతా పరీక్షలంటే ఎలాంటి ఆందోళన చెందకుండ పాఠశాలలో గురువులు చెప్పిన అంశాలను మరోమారు మననం చేసుకొని ప్రశాంతతో కూడిన మనసుతో పరీక్షలు రాయాలని సూచించారు. ఇర్విన్ ఉన్నత పాఠశాలకు యేండ్ల కాలంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, దానిని కాపాడేందుకు ప్రతి విద్యార్థి పట్టుదలతో ముందుకు సాగి ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యనేర్పిన గురువులకు పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వతాలు, వార్డుసభ్యులు పల్లేటి రాములు, నాయకులు బొడ్డు శంకర్, బావండ్లపల్లి రాములు, సయ్యద్ సలీం, కాటంగౌడ్, మహమూద్, శ్రీకాంత్, రమేష్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాధలుగా మారిన పిల్లలకు అండగా జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్

**▶▶ కడ్తాల్‌కు చెందిన తుప్పరి వెంకటేష్, అతని భార్య అకాలమృతితో అనాధలుగా మారిన పిల్లలు**

**▶▶ వెంకటేష్ ఇద్దరు పిల్లల చదివినంతవరకు తన ట్రస్ట్ ద్వారా విద్యాభ్యాసం చేయిస్తానని ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ హామి**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 10): కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన తుప్పరి వెంకటేష్ అకస్మిక మృతికి గురికాగా ఆయన భార్య కూడ గత రెండు సంవత్సరాల కిందట మృతిచెందింది. దీంతో వారి ఇద్దరి పిల్లలు అనాధలుగా మారినట్లు తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ మంగళవారం వెంకటేష్ సంతానంతో పాటు వారి కుటుంబీకులను పరామర్శించి తక్షణ సహాయంగా 5వేల రూపాయలను తన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు చదువుకున్నంత వరకు తన ట్రస్ట్ ద్వారా తోడ్పాటునిందిస్తానని హామి ఇచ్చారు. అదేవిధంగా కడ్తాల్ మండలం గాన్గుమర్లతాండ గ్రామ పంచాయతీకి చెందిన నేనావత్ అమర్‌సింగ్ నాయక్ ఆకస్మిక మరణం విషయం తెలుసుకున్న దశరథ్‌నాయక్ మంగళవారం మృతుడి కుటుంబీకులను పరామర్శించి తన ట్రస్ట్ ద్వారా తక్షణసహాయంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయా కార్యక్రమాలలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, వార్డు సభ్యులు శీనునాయక్, నాయకులు కిషన్ వెంకటేష్ , అంజి, కృష్ణ, శ్రీకాంత్, మురళి, మల్లేష్, రాజు , నరేష్ ,రవి, సక్రు, భాస్కర్, గోప్య, మహేష్ ,శీను, శేఖర్, శ్రీశైలం, రాజు, జాన్య, దశరథ్, చందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# అండన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన గ్రామపంచాయతి పాలకవర్గం





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 10): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామపంచాయతి పరిధిలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం గ్రామ సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్ గాదెమోని దళపతిగౌడ్‌లు స్థానిక నాయకులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో రికార్డులు పరిశీలించి చిన్నారులకు అందించే గుడ్లు, ఆహారపదార్థాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నారులంతా ప్రతిరోజు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చేలా చూడాలని, వారికి మెనూ ప్రకారం శుచి, శుభ్రతతో నాణ్యమైన ఆహారం అందించాలని అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లకు సూచించారు. అదేవిధంగా సర్పంచ్ రెండు కేంద్రలలోని విద్యార్థులకు బిస్కెట్ పాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు పల్లెటి రాములు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు అభినవ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొడ్డు శంకర్, సయ్యద్ సలీం, జవాజి కాటం గౌడ్, బొలెమోని శ్రీకాంత్, బద్ది రమేష్ మహమూద్, ఆయా అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం .. పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్...

**▶▶ మండల పంచాయతీ అధికారికి మెమో జారీ చేసిన కలెక్టర్...**

**▶▶ బూర్గుల,కాశిరెడ్డిగూడ పంచాయతీల్లో అస్తవ్యస్తంగా రికార్డులు...**

ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్(మార్చి10): అధికారులు తమ విధుల్లో నిర్యక్ష వైఖరి కారణంగా సస్పెన్షన్‌కు గురికాగ, మండల అధికారికి జిల్లా కలె క్టర్ మెమో జారీ చేశారు. మండల పరిధిలోని బూర్గుల, కాశిరెడ్డిగూడ గ్రామ పంచాయతీలల్లో కార్యదర్శులు పంచాయతీ రికార్డులను అస్తవ్యస్తంగా చూపిన కారణంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటూ ఆయా గ్రామాల కార్యదర్శులు సరోజ, వాసవాచారిలను సస్పెండ్ చేశారు. అదేవిధంగా మండల పరిషత్ అధికారి జయంత్‌రెడ్డికి మెమో జారీ చేశారు. ఈనెల 9వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామాలను ఆకస్మిక తనిఖీ చేయగా బూర్గుల పంచాయతీ కార్యదర్శి అనుమతి లేకుండా సెలవు పెట్టి విధుల్లో నిర్లక్ష్య వైఖరిని చూపగ, వాసవాచారి పంచాయతీ రికార్డులను సక్రమ నిర్వహణ లేకపోవడంతో పాటు విధి నిర్వహణలో విఫలం చెందారని, అదేవిధంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి కార్యక్రమ నిర్వహణలో లోపాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటూ ఆదేశాలు జారీ చేశారు. అయితే పంచాయతీ కార్యదర్శులకు దిశా నిర్ధేశం చేయడంలో వైఫల్యం చెందారనే కోణంలో మండల పరిషత్ అధికారికి మెమో జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవంటూ మండల అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ఎప్పటికప్పుడూ పర్యవేక్షించాలని, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని అధికారులకు సూచించారు. విధుల్లో అలసత్వాన్ని ఎంతటికి సహించేదిలేదని అధికారులు తీరు మార్చుకోని విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

# కేజీబీవీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి కల్పన**



కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 10): కేజీబీవీలలో పని చేస్తున్న బోధన బోధనేతర ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాని టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి కల్పన డిమాండ్ చేశారు. మంగళవారం కందుకూరు కస్తూర్బా పాఠశాల ఆవరణలో మండల అధ్యక్షులు డాక్టర్ జె.బుగ్గరాములు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన సమయంలో నల్లబాడ్జీలతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఈ నెల 16 న జిల్లా కేంద్రాలలో నిరసనలు వ్యక్తం చేయాలని,ప్రభత్వం స్పందించకపోతే ఈ నెల 20న చలో హైద్రాబాద్ కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్‌వో భార్గవి,సిబ్బంది మహేష్, శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సోదర భావానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులు

కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 10): కుల మతాలకు అతీతంగా రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు సోదర భావానికి ప్రతీకలు అని వార్డు సభ్యులు తాళ్ల కార్తిక్, బొక్క దీక్షిత్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో షేక్ బాషీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొన్నారు. రంజాన్ మాసంలో ముస్లీంలు పవిత్రంగా పాటించే ఉపవాస విరమింప చేసే సమయానికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశామని తెలిపారు. మత సామర స్యానికి అతీతంగా పండుగలు జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎండి అజీజ్, ఎండి అంజద్,హైమద్, ముఖీమ్,అజార్,అన్వర్,శ్యామ్ బాబు, యశ్వంత్ చారీ, వంశీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ పరామర్శ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 10): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన యాచారపు పాపమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ సోమవారం సాయంత్రం మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి మంగళవారం ఉదయం స్థానిక కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి పాపమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబీకులను పరామర్శించి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పాపమ్మకు నివాళులర్పించినవారిలో బికెఆర్ వెంట కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు నాగిల్ల యాదయ్య, యాచారపు మహేశ్వర్, జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, పడాల శ్రీను తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులపై దాడి అమానుషం : టీడబ్ల్యూజేఏ డివిజన్ అధ్యక్షులు రాజు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి10): జర్నలిస్టులపై దాడి అమానుషమని టీడబ్ల్యూజేఏ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. షాబాద్ మండలంలో పనిచేస్తున్న జర్నలిస్టులు శివగళ్ల శేఖర్, నాగర్‌గూడ నరేందర్‌లపై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. మంగళవారం వారికి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమన్నారు. జర్నలిస్టులపై భౌతికదాడికి పాల్పడిన నింధితులపై సంబంధిత సెక్షన్ల కింద వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. నిరంతరం ప్రజాసమస్యలపై పోరాడే జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జర్నలిస్టులు పెన్‌డౌన్ చేస్తే ప్రభుత్వ యంత్రాగం స్తాంబించిపోతుందని, పాలకులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండే వ్యవస్థకు విఘాతం కలిగించడం మంచిది కాదన్నారు. దాడికి గురైన జర్నలిస్టులకు సంఘం అండగా ఉంటుందన్నారు. నింధితులకు శిక్ష పడే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు.

సూర్య
www.suryaa.com



## శ్రీరంగవరం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

- రంగానాథ స్వామి కళ్యాణ మహోత్సవానికి కమిషనర్‌కు ఆహ్వానం



కమీషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

**మేడ్చల్, మేజర్ న్యూస్, (మార్చి 10):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగవరం గ్రామంలో నిర్వహించనున్న శ్రీదేవి?భూదేవి సమేత రంగానాథ స్వామి మరియు భవాని రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ స్వామి నాయకులను కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరంగవరం గ్రామంలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కౌన్సిలర్లు కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దాది నరసింహ, ఓం ప్రకాష్ గౌడ్, వరలక్ష్మి సురేందర్, సాయిబాబా, దాది దాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

- రూ.10 వేలు అందజేసిన ఎంసిపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 10):** మూడు చింతల పల్లి మున్సిపాలిటీ 24 వార్డు (కేశవరం) కు చెందిన ఏర్పుల లక్ష్మి అనారోగ్యం తో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మూడు చింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి స్థానిక కౌన్సిలర్ మాధవి భూమేష్ గౌడ్ తో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేసి, మృతురాలి కుటుంబానికి అండగా నిలుస్తామని భవిష్యత్తులో అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. చైర్మన్ జాం రవి వెంబడి 6వ వార్డు కౌన్సిలర్ నీరజ్ గౌడ్, కౌన్సిలర్ నవీన్,నాయకులు కామిడి బాబు రెడ్డి,కొంపల్లి భూమేష్ గౌడ్, చిన్నలచ్చ శ్రీనివాస్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి లు ఉన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

- దోమ ఎస్సై వసంత్ జాదవ్



**దోమ, మేజర్ న్యూస్ (మార్చి 10):** ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు దోమ ఎస్సై వసంత్ జాదవ్ తెలిపారు. మండల పరిధిలోని బుద్ధాపూర్ చందనాయక్ తండాకి చెందిన జర్పుల భీమ్లా నాయక్ ట్రాక్టర్ నెంబర్ టిజి 34-టి-0590 వాగులో నుంచి ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుబడింది. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసి కేసు నమోదు చేసి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తగిలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఒకే ప్లాట్‌పై రెండు ఇంటి నంబర్లు..

- అక్రమాలపై విచారణ జరగాలి
- తుంకుంటలో నకిలీ పత్రాలతో ఇంటి నంబర్ సృష్టి ఆరోపణలు
- అక్రమ ఇంటి నంబర్‌ను వెంటనే రద్దు చేయాలి
- బాధితుడు మెండు అనిల్ కుమార్

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 10):** ఒకే ప్లాట్‌పై రెండు వేర్వేరు ఇంటి నంబర్లు సృష్టించబడటం తుంకుంట పురపాలక సంఘం పరిధిలో చర్చనీయాంశంగా మారింది. ఒకరు అధికారికంగా పన్ను చెల్లిస్తుండగా, మరొకరు నకిలీ పత్రాలతో కొత్త ఇంటి నంబర్ పొందిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది. రెడ్డి కాలనీలో చోటుచేసుకున్న ఈ ఘటనపై బాధితుడు మెండు అనిల్ కుమార్ అధికారులను ఆశ్రయించారు. మెండు అనిల్ కుమార్ అనే వ్యక్తి తుంకుంటలోని సర్వే నంబర్లు 286, 332లో ఉన్న ప్లాట్ నంబర్ 133 (135 చదరపు గజాలు)ను 2018లో రిజిస్టర్డ్ సేల్ డీడ్ (నెం.1335/2018) ద్వారా కొనుగోలు చేశారు. అనంతరం చట్టబద్ధ అనుమతులతో అక్కడ ఒక గది నిర్మించుకున్నారు. దీనికి పురపాలక అధికారులు 5-69/133/1 అనే ఇంటి నంబర్ కేటాయించారు. అప్పటి నుంచి ఆయన క్రమం తప్పకుండా ఆస్తి పన్ను చెల్లిస్తూ వస్తున్నారు. అయితే గతంలో అదే గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన మల్లారెడ్డి అనే రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి తన పాత పరిచయాలను ఉపయోగించి ఈ ఆస్తిపై కన్నేసినట్లు బాధితుడు ఆరోపిస్తున్నారు. అనిల్ కుమార్‌కు చెందిన పత్రాలను అడ్డం పెట్టుకుని, ఎటువంటి చెల్లుబాటు అయ్యే ఆధారాలు లేకుండా ఎం. వెంకట్ రెడ్డి అనే వ్యక్తి పేరు మీద 5-69/133/o/1 అనే కొత్త ఇంటి నంబర్‌ను సృష్టించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నకిలీ పత్రాలతో సృష్టించిన ఈ ఇంటి నంబర్‌ను రద్దు చేయాలని కోరుతూ బాధితుడు గత నెల జనవరి 9, 2026న పురపాలక అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ స్పందన లేకపోవడంతో తాజాగా కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు మరోసారి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములు లేదా ఇతరుల ప్రైవేట్ ఆస్తులపై నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా హక్కులు సాధించే ప్రయత్నాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. జీహెచ్‌ఎంసీ మరియు పురపాలక శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి బాధితుడికి న్యాయం



ఇదే ఇంటికి రెండు నంబర్లు

చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా బాధితుడు మెండు అనిల్ కుమార్ మాట్లాడుతూ, “నా వద్ద ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయి. నేను క్రమం తప్పకుండా పన్ను చెల్లిస్తున్నాను. ఒక రిటైర్డ్ ఉద్యోగి ప్రభావంతో నా ఆస్తిపై మరొక ఇంటి నంబర్ ఎలా సృష్టిస్తారు? దీనిపై సమగ్ర విచారణ జరిపి అక్రమ ఇంటి నంబర్‌ను వెంటనే రద్దు చేయాలి” అని డిమాండ్ చేశారు.

## ఉపాధి హామీ సోషల్ ఆడిట్‌లో సామాజిక తనిఖీలో బయటపడ్డ అధికారుల పనితీరు

- ఆడిట్‌లో ఏపీఓ నిర్లక్ష్యం కారణంగా పలు పరిపాలనా సమస్యలు తలెత్తినట్లు వెల్లడి
- గ్రామాల్లో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులకు టెక్నికల్ అసిస్టెంట్లకు సమన్వయ లోపం
- సామాజిక తనిఖీలో జరిమానా విధించిన అధికారులు

**యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 10):** మండలానికి చెందిన 2024 2025 సంవత్సరానికి సంబంధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (KELTCES) 16వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం మంగళవారం మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 33 గ్రామ పంచాయతీలకు సంబంధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల రికార్డులను డీఆర్‌పీలు సమర్పించగా,వివిధ గ్రామపంచాయతీల్లో 2024 ఏప్రిల్ 1 నుండి 2025 మార్చి 31 వరకు చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా గ్రామపంచాయతీల్లో నిర్వహించిన ఉపాధి హామీ పనుల రికార్డులను పరిశీలించగా కొన్ని చోట్ల రికార్డులు సక్రమంగా నిర్వహించలేదని అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా సంబంధితులపై రూ.30,000 జరిమానా విధించడంతో పాటు రూ.1,40,600 రికవరీ చేయాలని అసిస్టెంట్ ప్రోగ్రామ్ డైరెక్టర్ సరళ ఆదేశించారు. ఏపీఓ జనార్ధన్ గ్రామాలను సక్రమంగా సందర్శించకపోవడం, పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించడం వల్ల ఫీల్డ్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు రికార్డులను ఇష్టారీతిగా నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. 13 సంవత్సరాలు ఒకే చోట పనిచేస్తూ మండలంలో ఈయన ఆడింది ఆట పాడింది పాటగా కొనసాగుతుంది







మండల స్థాయిలో ఉపాధి హామీ పథకంలో పూర్తిస్థాయి విధులు నిర్వహించాల్సిన ఈయన మధ్యాహ్నం 12 గంటలకు వచ్చి మూడు గంటల లోపే వెళ్లిపోవడం అందరిని ఆశ్చర్య వ్యక్తంఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి బకాయి జీతాలు వెంటనే విడుదల చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు కోరుతున్నారు అధికారులు క్రమం తప్పకుండా గ్రామాలను సందర్శించి పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాలాల ఇంచార్జ్ ఎంపీడీవో కృష్ణారావు,ఎంపీవో ఆనంద్‌రావు,డీవో భార్గవి, అంబుడ్స్‌మెన్ రాములు, పంచాయతీ రాజ్ ఏఈ సంతోష్,ఏపీఓ జనార్ధన్, ఎస్ఆర్‌పీ రాజు,టెక్నికల్ అసిస్టెంట్లు,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ చైర్మన్‌గా శివలింగాల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శిగా చిందం శివశంకర్ ఎంపిక

- చీర్యాల గ్రామంలో శ్రీ రామాలయం దాసాంజనేయ స్వామి ఆలయానికి నూతన కమిటీ ఏర్పాటు

**కీసర, మేజర్ న్యూస్, (మార్చి 10):** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని చీర్యాల గ్రామంలోని శ్రీ రామాలయం దాసాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి, నిర్వహణను మరింత సమర్థవంతంగా కొనసాగించేందుకు మంగళవారం గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత సమక్షంలో నూతన ఆలయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్‌గా శివలింగాల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శిగా చిందం శివశంకర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శివలింగాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,.. గ్రామ ప్రజల సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఆలయానికి అవసరమైన సదుపాయాలను మెరుగుపరుస్తూ భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామస్తులందరూ ఆలయ అభివృద్ధికి



సహకరించాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులుగా మాజీ సర్పంచ్‌లు తుంగ ధర్మేందర్, పులగుర్ల లావణ్య శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ బలరాపాటి రమేష్, ఏలూరి రాము, వల్లాల ప్రణీత్, కోలా సురేష్ యాదవ్, ఆర్. మల్లారెడ్డి, గుళ్లపల్లి గౌరీశంకర్ గౌడ్, ఏలూరి రాజులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కమిటీ సభ్యులు, మాజీ సెక్రటరీ, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఎంతటి కష్టమైనా ఇష్టంగా చదవాలి...

## బంగారు భవిష్యత్తుకు బాటలు విద్యార్థి దశనే.. గన్నెపాగ నర్సింగ్ రావు





మొయినాబాద్ మేజర్ న్యూస్( మార్చి 10 )... ప్రతి విద్యార్థి కష్టమైన ఇష్టంగా చదివి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని చదువుతోనే ప్రతి ఒక్కరి తలరాతలు మారుతాయి అని ఉన్నత చదువులు చదివితే ఏ రంగంలోనైనా రాణించగలుగుతారని మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు గన్నేపాక నర్సింగ్ రావు అన్నారు మంగళవారం మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిచంద్ర ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ జామెంట్రీ బాక్స్ పెన్నులు తదితర సామాగ్రి నర్సింగ్ రావు ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి జీవితంలోనైనా విద్యార్థి దశనే కీలకమని విద్యార్థి దశలో కష్టమనకుండా ఇష్టంగా చదువుకున్నప్పుడే వారి జీవితానికి బంగారు బాటలు వేసుకున్న విద్యార్థులకు సూచించారు మంచి చదువులు చదువుకున్న విద్యార్థులకు ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు మంచి చదువులు చదువుకున్నప్పుడే వారి భవిష్యత్తుతో పాటు సమాజంలో కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిన వారవుతారని ఇప్పటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తుకు పునాదులు అవుతారని అన్నారు మంచి స్నేహం మంచి చదువు విద్యార్థి దశ నుండే అలవాటు చేసుకోవాలని అన్నారు విద్యార్థులు ఎప్పుడు పుస్తకాలు చదువుతూ మహనీయుల చరిత్రను తెలుసుకోవాలన్నారు చరిత్ర తెలిసిన వారే చరిత్రను సృష్టిస్తారని మహనీయుల బాటలో నడిచిన వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన తెలిపారు అందుకే విద్యార్థులు ఈ పరీక్షల్లో ప్రతి ఒక్కరూ మంచిగా చదివి తమ గ్రామాన్ని జిల్లా స్థాయిలో నిలబెట్టాలని అందుకు విద్యార్థులు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలారి లక్ష్మి బాలయ్య మాజీ ఎంపీటీసీ బట్టు మల్లేష్ ఉప సర్పంచ్ ఆంజనేయులు కొంగల విజయ యాదయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాములు , బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నడిమింటి రాములు గ్రామ పెద్దలు శంకరయ్య పొద్దుటూరు బిక్షపతి కృష్ణ సత్యనారాయణ ప్రవీణ్ వెంకటేష్ ప్రసాద్ హరి శంకర్ ఆనందం ప్రభు రత్నం ఫయాజ్ విద్యా కమిటీ చైర్మన్ వీణ గ్రామ సెక్రెటరీ శ్రీలత రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి విద్యార్థిని చదువుకు ఆపన్న హస్తంగా నిలిచిన ఎలిమినేటి నరసింహా రెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( మార్చి 10 ) : పేదరికం కారణంగా చదువు కొనసాగించడానికి ఇబ్బంది పడుతున్న ఆదిభట్ల సర్కిల్ తొర్రూర్ డివిజన్ లో పేదింటి విద్యార్థినికి అండగా నిలిచి దాతృత్వం చాటుకున్నారు బీజేపీ నాయకులు, తుర్కయంజాల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి.వివరాలోకి వెళితే తొర్రూర్ డివిజన్ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గంగాపురం ప్రణతి బ్రిలియంట్ హై స్కూల్ లో 8వ తరగతి చదుతుంది.గత కొంతకాలం క్రితం విద్యార్థిని తండ్రి అనారోగ్యం కారణంగా కాలం చేయడంతో ఆ పేదింటి విద్యార్థినికి అండగా నిలిచి చదువుకు ఆర్థిక సహాయం అందజేశారు నరసింహా రెడ్డి.ఈ సందర్భంగా ఆయన సూర్య దిన పత్రికతో మాట్లాడుతూ విద్యార్థిని చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉన్నత చదువు కొరకు తనవంతు సాయం ఉంట్టుందన్నారు.ప్రతి సంవత్సరం తన సొంత నిధులతో ఫీజులు చెల్లించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ విద్య సంవత్సరానికి చెల్లించాల్సిన ఫీజ్ ను ఆయన మంగళవారం స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎన్ ఆర్ టీం సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మేధస్సుకు పదును పట్టేలా ఈవెంట్.. జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి




మొయినాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 10).. సాంకేతిక క్రీడా ఉత్సవాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని విద్యార్థుల్లోని నైపుణ్యతను చాటుకునే ల ఇకర్యాస్ ఇన్విక్టా కార్యక్రమాలు ఈ నాలుగు రోజులు విద్యార్థుల మేధస్సుకు పదును పట్టేలా ఉంటాయని జె ఎన్ టి యు వైస్ ఛాన్సర్ డాక్టర్ టి కిషన్ కుమార్ రెడ్డి అన్నారు మంగళవారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కేజీ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థి వ్యవహారాల విభాగంలో సాంకేతిక క్రీడలు సాంస్కృతిక కార్యకలాపాలను కలిగి ఉన్న ఇకార్యాస్. ఇన్విక్టా 2026 కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ వైస్ ఛాన్సర్ డాక్టర్ టి కిషన్ కుమార్ రెడ్డి కళాశాల చైర్మన్ కే కృష్ణారెడ్డి సాంప్రదాయ పద్ధతిలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీ రెడ్డి కళాశాలలో జరిగే ఈ కార్యక్రమం ఈరోజు 10వ తేదీ నుండి 13 వరకు నాలుగు రోజులపాటు ఈ వేడుకలు జరగనున్నాయన్నారు ఈ వేడుకల్లో విద్యార్థుల్లోని సాంకేతిక నైపుణ్యాలు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల వంటి సమ్మేళనాలతో కూడిన కార్యక్రమం జరుగుతుందన్నారు ఇంత మంచి కార్యక్రమం విద్యార్థుల చొరవతో జరుగుతున్నందుకు విద్యార్థులను వారు అభినందించారు సమగ్ర విద్యకు ఇటువంటి కార్యక్రమాలు పునాదులు వేస్తాయని వారు పేర్కొన్నారు విద్యార్థుల్లోని సృజనాత్మకను వెలికి తీసేలా విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టేలా ఈ నాలుగు రోజులు జరుగుతాయన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సాయి సత్యనారాయణ రెడ్డి డీఎస్సీ ఎం రత్నాచారి వివిధ విభాగాల దీనిలో హెచ్ఓడీలు విద్యార్థి విద్యార్థినిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు : ఏ డి ఏ శోభారాణి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్10) సేంద్రీయ వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధ్యమని ఏడిఏ శోభారాణి చెప్పారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు మంగళవారం మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో రైతులకు సేంద్రీయ వ్యవసాయం సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ ఏఈఓ లతో కలిసి గ్రామంలోని రైతు మనోహర్ నాటు కోళ్ల పెంపకం ,పాడి పరిశ్రమ, సేంద్రియ ఎరువులతో సాగుచేసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సేంద్రీయ ఎరువుల వినియోగంతో తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం సాధించ వచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు బాలకృష్ణ, భూదేవి, మీనాక్షి, ప్రభావతి, రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్10) రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ శంకర్ కోరారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం5 రన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన వివరించారు. స్థానిక గాంధీ చౌక్ వద్ద ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధికారులు యువకులు, నాయకులు5 రన్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు, హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి నుండి మేడిగడ్డ గేటు వరకు 5కే రన్ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్య నాయక్ వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి, సీఐ జానకిరామ్ రెడ్డి, కౌన్సిలర్లు, యువకులు, నాయకులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సువర్ణ అవకాశం ప్రగతి ప్రణాళిక : ఎంపీడీవో కుసుమ మాధురి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 10) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక తో గ్రామాల అభివృద్ధికి సువర్ణ అవకాశమని ఎంపీడీవో కుసుమా మాధురి చెప్పారు. మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో సర్పంచ్ లకు ప్రజా పాలనా- ప్రగతి ప్రణాళిక లో శాఖల వారీగా చేపట్టాల్సిన పనుల వివరాల గురించి మండల అధికారులతో కలిసి ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రణాళికలో భాగంగా గ్రామాలలో గ్రామపంచాయతీ, అంగన్వాడి భవనాలు, ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లిస్తున్నందున త్వరగా నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేయాలని చెప్పారు. నర్సరీ నిర్వహణ, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాల మెయింటనెన్స్, స్వచ్ఛదనం, పచ్చదనం, తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ లో షెడ్ ల వాడుక,ఎండాకాలం లో నీటి ఎద్దటి లేకుండా ప్రణాళికలు, ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె వివరించారు. అనంతరం చెన్నంపల్లి లో హెల్త్ సబ్ సెంటర్ లో ఇంకుడు గుంత నిర్మాణానికి సర్పంచ్ ప్రశాంతి, ఉప సర్పంచ్ తో కలిసి ఆమె భూమి పూజ చేశారు.

ఈ కార్యక్రమం లో ఎం పి ఓ లక్ష్మణ్, ఏ పీ ఓ మాధవ రెడ్డి, ఎంఈఓ పాండు, పి ఆర్ ఏ ఈ అభిషేక్, ఏఈ లు మిషన్ భగీరథ గ్రిడ్ శరత్, యాదయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత, ఏవో శ్రీనివాస్ గౌడ్, ఐకెపి ఎపిఎం నీరజ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లి పంచాయతీ భవనానికి స్లాబు పనులు పూర్తి

- త్వరలో అందుబాటులోకి పంచాయతీ భవనం
- జుంటుపల్లి సర్పంచ్ శ్రీవాణి గౌడ్



**యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 10):** మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న నూతన పంచాయతీ భవనానికి స్లాబు పనులు పూర్తయ్యాయని గ్రామ సర్పంచ్ తెలిపారు.తాండూరు ఎమ్మెల్యే కృషి వల్లే భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని సర్పంచ్ పేర్కొన్నారు.గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం స్లాబు పనులు పూర్తికాగా మిగిలిన పనులను కూడా త్వరలో పూర్తి చేసి భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు సర్పంచ్ వెల్లడించారు.ఈ భవనం అందుబాటులోకి వచ్చిన తరువాత గ్రామ ప్రజలు పంచాయతీకి సంబంధించిన పనులు సులభంగా చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని సర్పంచ్ శ్రీవాణి గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహమ్మద్. కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు విజయ్ కుమార్ సీనియర్ నాయకులు ఆశప్ప, రవి గౌడ్ పృథ్వీరాజ్ గౌడ్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

- ఏఎంసీ చైర్మన్ నర్సిములు యాదవ్
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (మార్చ్ 10):** ప్రజలకు అండగా నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సిములు యాదవ్, మూడు చింతల పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ లు అన్నారు. మంగళవారం మూడు చింతల పల్లి మున్సిపాలిటీ 2 వ వార్డు (పోతారం) కు చెందిన మోర లక్ష్మి, మోర అరుణ, జీలకర్ర లక్ష్మి, వంగా లలిత, రత్నల శాంతమ్మ లకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సిములు యాదవ్, వెంకటేష్ మాట్లాడుతూ... మూడు చింతల పల్లి మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గృహ వసతి కల్పించడమే మా ప్రథమ కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రత్నాల మహేష్, జెర్రి పోతుల నర్సిములు, గుర్రం బస్వా రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అఖిలేష్ రెడ్డి, మోహన్ రెడ్డి, హరి బాబు, రాజు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతో ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 10):** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో అందరినీ భాగస్వాములు చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు సూచించారు. ఈ నెల 12వ తేదీన నూతనంతా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లు, మేయర్లకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు , 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యాచరణపై వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 12న నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంపై సీ.ఎస్ రామకృష్ణారావు మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె.శ్రీదేవి, సెర్ప్ సీఈఓ దివ్య, ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే ఉత్తమ ఫలితాలు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే ఉటంకిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలకు ఏవిధంగానైతే ప్రామాణికమైన ఫలితాలు అందుతాయో, ఆ కోణంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు , ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం, సామాజిక రుగ్మతల నివారణ, విద్యా, వైద్యం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగేలా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12,700 గ్రామ పంచాయతీలు, 110 మున్సిపల్ సంస్థలున్నాయని, వీటన్నింటిలో 15000 మంది ప్రజాప్రతినిధులున్నారని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవానికి మంత్రులు, ఎం.పీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లను కూడా ఆహ్వానించాలని సి.ఎస్ స్పష్టం చేశారు. జిల్లాలోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపేలా ఫోటో ప్రదర్శనను వేదిక వద్ద ఏర్పాటు




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దీపక్ తివారి

చేయాలన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు ఫైళ్ల క్లియరెన్స్, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా కలెక్టర్లను రామకృష్ణా రావు అభినందించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని సూచించారు. ఈసందర్భంగా, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గురువారం రోజున శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని సీఎస్ దృష్టికి తెచ్చారు. వికారాబాద్ పరిధిలోని 4 మున్సిపాలిటీల చైర్మన్లు, కౌన్సిలర్లకు జిల్లా కేంద్రంలో, గ్రామ పంచాయతీల సర్పంచ్ లకు మాస్టర్ ట్రైనర్లచే నిర్దేశిత అంశాలపై శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. వారికి మెటీరియల్, గుర్తింపు కార్డులు అందించేలా చర్యలు తీసుకుంటామని అందరి భాగస్వామ్యంతో జిల్లాలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్ పి సి ఇ ఓ సుధీర్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ సమీప ఉద్యోగులకు 24% హెచ్ఆర్ఏ అమలు చేయాలి

- పెండింగ్ కరుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలి : జేఏసీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 10):** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్య సమావేశం నిర్వహించారు. జేఏసీ చైర్మన్, టీఎన్‌జీఓఎస్ అధ్యక్షుడు బి. రవి ప్రకాశ్ అధ్యక్షతన అంతాయిపల్లి ఐడీఓసీ కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ పరిధికి సమీపంలోని 8 కిలోమీటర్ల పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 24 శాతం హౌస్ రెంట్ అలవెన్స్ అమలు చేయాల్సిన అవసరంపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న కరుణ్య నియామకాలను తక్షణమే చేపట్టాలని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులకు సంబంధించిన ఇతర సమస్యలపై కూడా సమావేశంలో చర్చించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు జేఏసీ ప్రతినిధి బృందం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌కు వినతి పత్రం సమర్పించి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓఎస్ కార్యదర్శి బి. భరత్ కుమార్, టీయూటీఎఫ్ అధ్యక్షుడు పి. రాజు, ఎస్‌టీయూటీఎస్ జనరల్



సెక్రటరీ ఉర్రెల విఠల్, కార్యదర్శి బి. నర్సింలు, పీఆర్‌టీయూటీఎస్ అధ్యక్షుడు వై. రమేశ్వర్ గౌడ్, జనరల్ సెక్రటరీ చి. ఆనంద్, టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు కె. జయసింహా రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎం. మదన్ రెడ్డి, ఎ. గోపాల్ (పీఆర్‌టీయూటీఎస్), ఆర్.ఎం.ఎస్. రెడ్డి (ఆర్‌టీయూటీఎస్), డి. మహేష్, పి. తిరుమల, యు. కుమార్, చి. యాదగిరి (పీఆర్‌టీయూటీఎస్), కార్తిక్ (కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,.. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు.

# పదవ తరగతి భావి జీవితానికి తొలిమెట్టు





**దోమ, మేజర్ న్యూస్ (మార్చి 10):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ... మంగళవారంరోజు మన అందరికీ ఆనందంతో పాటు భావోద్వేగాన్ని కలిగించే ప్రత్యేకమైన రోజు అని చిన్నారి విద్యార్థులుగా ఆరవ తరగతిలో ప్రవేశించి భావి జీవితానికి తొలిమెట్టు లాంటి పదవ తరగతి నీ దాట బోతున్నారు తద్వారా మీ జీవితానికి చక్కని మార్గదర్శనం చేసుకునే బాధ్యత మీ మీద ఉంది. ఇక్కడ మీరు పుస్తక విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, గౌరవం ,నిజాయితీ మరియు కష్టపడి పని చేయడం వంటి గొప్ప లక్షణాలను నేర్చుకున్నారు. భవిష్యత్తులో మీ అందరి ఎదుగుదల చూసి మేము గర్వ పడతాం అని అన్నారు ఇప్పుడు ఈ పాఠశాల జీవితాన్ని ముగించి జీవితంలో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించ బోతున్నారు జీవితంలో విజయాలు రావాలంటే కష్టపడాలి. ధైర్యంగా ముందుకు సాగాలి అపజయాలు వచ్చినా భయపడకుండా ఎదుర్కొనీ విజయానికి మెట్లుగా భావించాలి. మీ తల్లిదండ్రులను, గురువులను మార్గదర్శులను ఎప్పటికీ మర్చిపోకుండా మీరు లక్ష్యాన్ని నిర్దేశించుకుని మీ విజయాలతో ఈ పాఠశాలకు, ఈ గ్రామానికి చక్కని గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కందుకూరు గురుకులంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం




కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 10):కందుకూరు ఎస్సీ గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులు రేచల్, సుజాత, జహేదా బేగం, రాజేశ్వరి, రమాదేవి, నాగమ్మ, శ్రీలత, సబిత తదితరులను తోటి ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయ

## మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఆవుల సైదులు పాల్గొని మహిళల గొప్పతనం గురించి ప్రసంగిస్తూ మహిళలు ధైర్యం, త్యాగం మరియు నాయకత్వానికి ప్రతీకలని, కుటుంబానికి వెలుగులు పంచడమే కాకుండా, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రాణిస్తూ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. సృష్టికి మూలమైన మహిళ ప్రతి రంగంలోనూ తనదైన ముద్ర వేస్తూ, సమాజ ప్రగతికి కీలక పాత్ర పోషిస్తోంది తెలిపారు. మహిళలు ముందుకు వస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు ఇళ్లను చక్కదిద్దడంతో పాటు, బయటి ప్రపంచంలో పోటీపడి అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని, కుటుంబం కోసం తన సంతోషాలను త్యాగం చేసే గొప్ప వ్యక్తిత్వం మహిళా మూర్తులదని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.రమేష్, మోహన్ కుమార్ తదితరులు మహిళల గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీను, రంగారావు, రమేష్, మోతిలాల్, జ్ఞాన ప్రకాష్, అశోక్, వీరేంద్రనాథ్, నవీన్, మహిళా ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది శ్రీను, శంకర్, జైపాల్ విజయ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం తర్వాత మూసి ప్రక్షాళన.. కాంగ్రెస్‌కు కొత్త ఏటీఎం

- కాళేశ్వరం లాగా అవినీతి పెరుగుతోందని బీజేపీ ఆరోపణ
- మూడు కార్పొరేషన్ల నిర్ణయంపై కూడా తీవ్ర విమర్శలు
- రామరాజ్యం"పై బీజేపీ దృఢ సంకల్పం



బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 10): గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఏటీఎం లా పనిచేసిందని విమర్శలు వచ్చినట్లే, ప్రస్తుతం మూసి నది ప్రక్షాళన ప్రాజెక్టు కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్త ఏటీఎంగా మారిందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి ఆరోపించారు.మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై పలు అంశాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారీగా అవినీతి జరిగిందని బీజేపీ ఎప్పటినుంచో ఆరోపిస్తున్నదని పేర్కొన్న శంకర్ రెడ్డి, అదే విధంగా ఇప్పుడు మూసి నది ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి పెంచుకుంటోందని విమర్శించారు. ప్రజల డబ్బును అభివృద్ధి పేరుతో వాడుతూ కప్పం కట్టే పరిస్థితి నెలకొంటోందని ఆయన అన్నారు.మహానగరాన్ని మూడు కార్పొరేషన్లుగా విభజించే నిర్ణయం ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసిందని ఆయన పేర్కొన్నారు.ఈ నిర్ణయం వల్ల హైదరాబాద్ నగర అభివృద్ధికి ఉపయోగం కంటే గందరగోళమే ఎక్కువగా ఉంటుందని అన్నారు. ప్రాంతాల అభివృద్ధి పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం పునఃపరిశీలించాలని బీజేపీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇప్పటివరకు అమలు కాలేదని శంకర్ రెడ్డి ఆరోపించారు. ప్రజలను ఆకర్షించడానికి ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలుకాకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన మాటలు నెరవేర్చకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని పేర్కొన్నారు.మూసి ప్రక్షాళన పేరుతో వేలాది కుటుంబాలు ఇళ్లను కోల్పోయి భయాందోళనల్లో జీవిస్తున్నాయని శంకర్ రెడ్డి విమర్శించారు. అభివృద్ధి పేరుతో ప్రజల జీవనోపాధిని దెబ్బతీయడం సరికాదని ఆయన అన్నారు.రామ రాజ్యం"పై బీజేపీ దృఢ సంకల్పం..దేశంలో, రాష్ట్రంలో ప్రజలకు న్యాయం జరిగేలా బీజేపీ రామరాజ్యం స్థాపించాలనే లక్ష్యంతో పనిచేస్తోందని శంకర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు కాళేశ్వరం, మిషన్ భగీరథ, మూసి ప్రక్షాళన వంటి ప్రాజెక్టుల పేరుతో చేసిన అవినీతికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెత్త నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- చెత్త తగలబెట్టడంతో మంటలుచెట్లకు, విద్యుత్ వైర్లకు వ్యాపించిన అగ్ని

- మున్సిపల్ నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం - వెంటనే స్పందించిన మాజీ కార్పొరేటర్ బిక్షపతి చారి



బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 10):మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రమాదకర పరిస్థితి నెలకొన్న ఘటన మీరపేట్ ప్రధాన రహదారిపై వెలుగు చూసింది. చెత్తను సక్రమంగా తరలించకుండా అక్కడికక్కడే తగలబెట్టడంతో మంటలు చెట్లకు, అక్కడి నుంచి పైగా వెళ్లే విద్యుత్ వైర్ల వరకు వ్యాపించడంతో కొంతసేపు ప్రాంతంలో ఆందోళనకర పరిస్థితి నెలకొంది.ఈ ఘటన బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో, మీరపేట్ పోలీస్ స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది.స్థానికుల సమాచారం మేరకు మున్సిపల్ సిబ్బంది చెత్తను అక్కడికక్కడే తగలబెట్టడంతో మంటలు వేగంగా వ్యాపించాయి.సమీపంలోని చెట్లను అంటుకున్న మంటలు క్రమంగా విద్యుత్ తీగల దాకా చేరడంతో ప్రమాదం తలెత్తింది.ఘటన విషయం తెలిసిన వెంటనే మాజీ కార్పొరేటర్, భారతీయ జనతా పార్టీ స్థానిక అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. వెంటనే విద్యుత్ శాఖ ఏఈ, స్థానిక సీఐ, అలాగే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.అంతవరకు అక్కడున్న స్థానిక ప్రజల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేశారు.ఈ ఘటనపై బడంగ్ పేట్ కమిషనర్ పి. సరస్వతి కు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందన లభించలేదని బిక్షపతి చారి తెలిపారు. మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదకర పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆరోపించారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందనీ ఆయన అన్నారు. ప్రజల్లో ఆందోళన బహిరంగ ప్రదేశాల్లో చెత్తను తగలబెట్టడం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు అగ్ని ప్రమాదాల ప్రమాదం కూడా అధిక మవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.స్థానికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని చెత్త నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా సమస్యలపై కాంగ్రెస్ నేతల ఫీల్డ్ పర్యటన

- లెనిన్ నగర్‌లో సమస్యల పరిష్కారమే లక్ష్యం: సామిడి గోపాల్ రెడ్డి

- ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో స్థానికులతో సమావేశం




బాలాపూర్,మేజర్ న్యూస్ (మార్చి 10):ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫీల్డ్ పర్యటన నిర్వహించారు. ప్రశాంతి హిల్స్ డివిజన్58 పరిధిలోని ప్రశాంత్ నగర్, ఎమ్ కే నగర్ ప్రాంతాలలో ఉన్న సమస్యలను స్థానికుల నుంచి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ...దశాబ్దకాలంగా సమస్యల వలయంలో చిక్కుకున్న లెనిన్ నగర్ ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేలా చర్యలు తీసుకుని, సమస్యలు లేని లెనిన్ నగర్‌గా తీర్చిదిద్దడమే తమ సంకల్పమని పేర్కొన్నారు.స్థానిక సమస్యలపై చర్చపర్యటనలో భాగంగా కాలనీ ప్రజలు రహదారులు, డ్రైనేజ్, పారిశుధ్యం, తాగునీరు వంటి సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు.సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు జాటవత్ రవి నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్వాగత్ శ్రీనివాస్, గట్టు వీరన్న, టీకోల్ల కృష్ణ, పన్నాల సురేష్, లక్ష్మణాచారి, గడ వేముల కృష్ణ, గుడ్డేటి నరసింహ, మైత్రి ఆనంద్, రెడ్డపోల్ అశ్విని, సంపంగి బాలస్వామి పాల్గొన్నారు.అలాగే పారిశుధ్య విభాగానికి చెందిన దాసరి జీవన్ కుమార్, వాటర్ లైన్ మాన్ కంబాళ పల్లి భాస్కర్తో పాటు స్థానికులు కూడా పాల్గొని తమ సమస్యలను వివరించారు.

# వివిధ కేసులలో పట్టుబడ్డ వాహనాలకు వేలం పాట



ఆమనగల్లు,మేజర్ న్యూస్ (మార్చి 10) : ఆమనగల్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆమనగల్లు, తలకొండపల్లి, మాడుగుల, కడ్తాల్ మండలాల పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడ్డ వాహనాలకు నేడు పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ బద్య నాథ్ చౌహన్ తెలిపారు.ఆసక్తి కలిగినవారు ఉదయం 10-30 గంటలకు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనేవారు ధారావత్ రూ. 5000/- చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని సిఐ వివరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాపిశెట్టి రాము



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్ 10) మండల పరిధిలో ని మేడిగడ్డ తండాకు చెందిన రవీందర్ కుమారుడు మల్లేష్ రిసెప్షన్ వేడుకలు, మండలంలోని రామునుంతల సమీపంలో ఉన్న డీఎంకే ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ ఐదవ వార్డు కౌన్సిలర్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ అంబర్ సింగ్, శ్రీను నాయక్, ప్రేమ్ కుమార్, కృష్ణ, శంకర్ నాయక్ ఉన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- సంకేపల్లిగూడ గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య




షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 09)ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సంకేపల్లిగూడ గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య పేర్కొన్నారు. 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం షాబాద్ మండలం సంకేపల్లి గూడ గ్రామంలోని పలు వీధుల్లో శ్రమదానం, డ్రైనేజీలను క్లీన్ చేయించారు. అనుబంధగ్రామమైన శేరిగూడలో మురుగు కాల్వ అంతమయ్యే ప్రదేశంలో ఇంకుడుగుంత ను ఏర్పాటు చేసేందుకు టెక్నికల్ అసిస్టెంట్ అనిత మార్కింగ్ ఇచ్చారు. పూర్వప్రాథమిక పాఠశాల భవనానికి మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య మాట్లాడుతూ.. చెత్తను ఆరుబయట పడవేయరాదని తెలిపారు.పరిసరాలు శుభ్రంగా ఉంటే ఎలాంటి రోగాలు దరిచేరవని చెప్పారు. స్వచ్ఛత వైపు ప్రతి ఒక్కరూ అడుగేయాలని, గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని ఆమె కోరారు. గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వబడుల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, ఉప సర్పంచ్ గణపురం ప్రభాకర్, వార్డు సభ్యులు సంతోష, జయమ్మ,బొగ్గుల సత్తయ్య, స్వప్న, నాయకులు కుమ్మరి శివ రాములు, చీమల వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఫయజ్, హెచ్ఎం ఎం.ఎల్ నాయుడు, ఎస్. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## వట్టి నాగులపల్లిలో విద్యుత్ సమస్య పరిష్కరించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 10 ) సుదీర్ఘకాలం నుండి విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వట్టి నాగులపల్లి కి చెందిన మంగళగడ్డ వాసులకు ఉపశమనం దొరికింది. విద్యుత్ సమస్యలతో మంగళగడ్డ కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేశారు . దీంతో స్థానికులు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ ఈ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు విష్ణువర్ధన్, బక్కని సాయికుమార్, గిరి,లైన్మెన్ లగుపతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- పరిగి జూనియర్ సివిల్ జడ్జి  నాగుల శిల్ప
- అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**పరిగి మేజర్  న్యూస్ (మార్చి 10):** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని పరిగి మున్సిఫ్ కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప అన్నారు. మంగళవారం పరిగి పట్టణంలోని ఎంపీడీ వో కార్యాలయం లో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు.....స్త్రీ తనకు తాను తెలుసుకోవాలని ఉంటేనే కుటుంబం అనేది ఉంటుందన్నారు. మీరు చూపించే మర్యాద ప్రేమ పిల్లల మీద  ఉంటుందని అది మంచి కోసమే ఉండాలి అని అన్నారు.  కి కుటుంబ వ్యవస్థ అనేది సాధారణం అని అన్నారు. పెళ్లి పిల్లలు అనేది కుటుంబ వ్యవస్థలో ఒక భాగం కానీ అదే సమయంలో  ఎదగడానికి కూడా వాళ్లకు వచ్చిన



మాట్లాడుతున్న పరిగి మున్సిఫ్ కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప

మహిళలు అన్ని రంగాలలో సమానమే అని అన్నారు. మహిళలు ఎలాంటి మనస్పర్థలు, భేదాలు లేకుండా పిల్లను పెంచాలని ఆయన తెలిపారు. ఇంట్లో కుటుంబ పోషణ భారంగా కొడుకును, కూతురును వేరుగా కాకుండా సమానంగా పెంచాలని అభిప్రాయపడ్డారు.  లలో గొప్ప శక్తి ఉంటుందని  పిల్లల భవిష్యత్తు



మాట్లాడుతున్న పరిగి డీఎస్పీ శ్రీనివాస్

గెలుపొందిన వారికి ప్రథమ మరియు ద్వితీయ బహుమతులను అందజేయడం జరిగింది.



హాజరైన మహిళలు



కుర్చీ ఆటలు ఆడుతున్న మహిళలు



బహుమతులు అందజేస్తున్న జడ్జి, డీఎస్పీ.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్య, ఉద్యోగాలలో పోటీ ప్రపంచంలో కష్టపడి సాధించాలని సూచించారు.  మేము చదివిన సమయంలో  జడ్జి పరీక్ష రాసినప్పుడు పోటీ ఎక్కువగా ఉన్న ఎక్కువ సంఖ్యలో మహిళలు ఉత్తీర్ణత సాధించారని దానికి ఎలాంటి రిజర్వేషన్ లేదని ఆమె పేర్కొన్నారు. అలాంటి సమయంలో రిజర్వేషన్ కాకుండా కూడా ఉద్యోగాలు సాధించవచ్చు అనే ధీమా కల్పించుకోవాలని ఆమె సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా కార్యక్రమం ఏర్పాటుచేసిన అంకిత సంస్థ ప్రతినిధులను ఆమె అభినందించారు. అనంతరం పరిగి డిఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ....

మాతృమూర్తులపై ఆధారపడి ఉంటుందన్నారు. పిల్లలు చేసే తప్పులు తెలుసుకొని వారిని గాడిలో పెట్టాలని ఆయన సూచించారు. తెలిసి తెలియని పిల్లల జీవితాలు నాశనం కాకుండా  పిల్లలపైన దృష్టి పెట్టాలని  పేర్కొన్నారు.

**మహిళ దినోత్సవం పురస్కరించుకొని ఆట పోటీలు**

మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహిళలకు ప్రత్యేకంగా ఆట పోటీల్లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మహిళలకు కుర్చీ ఆట మరియు స్వ్యాప్స్ ఆట రెండు ఆటలను నిర్వహించడం జరిగింది. ఇందులో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్మికుల సన్మానించిన జడ్జి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పరిగి పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి పరిశుద్ధ కార్మికుల మహిళలను జూనియర్స్ నాగుల శిల్ప, పరిగి మున్సిపల్ చైర్మన్ కుడుముల రజిత, కౌన్సిలర్లు కలిసి పరిశుద్ధ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, ఎంపీఓ కరీం ,తాసిల్దార్ వెంకటేశ్వరి, పరిగి ఎస్ఐ మోహన్ కృష్ణ, అంకిత స్వచ్ఛంద సంస్థ స్టేట్ కోఆర్డినేటర్ స్టీఫెన్ డానియల్, జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, కౌన్సిలర్లు బాదాం అఖిల, , షాహెదా బేగం, హబీబున్నిసా అయూబ్, ఆర్పి లో మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ పీహెచ్‌సీలో వసతులు కల్పించండి సార్...

- శిథిలావస్థలో వైద్య సిబ్బంది క్వాంటర్స్
- అత్యవసర సమయంలో అవదని వైద్యం
- పెద్దేముల్‌లో శితిలావస్థకు చేరుతున్న సబ్‌సెంటర్
- పట్టించుకోని పాలకులు – అధికారులు

**పెద్దేముల్ , మేజర్‌న్యూస్( మార్చి – 10):** పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గతంలో అన్ని వసతులు ఉండేది.ప్రస్తుతం వసతుల లేమితో వైద్య సిబ్బంది రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గతంలో పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్‌లు, వారికి క్వాటర్స్, 24గంటల వైద్యంతో పాటు ఇతర అన్ని వసతులు అందుబాటుల్లో ఉండేవి. ప్రస్తుతం వైద్య సిబ్బందితో పాటు , సిబ్బంది క్వాటర్ కూలి పోవడంతో వైద్య సిబ్బంది ఉండేందుకు పట్టణాల భాట పట్టారు.దీంతో అత్యవసర సమయంలో వైద్యులు అందుబాటుల్లో లేక ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించవలసిన సరిస్థితి.పెద్దేముల్ మండలంలో 30 రెవెన్యూ గ్రామాలు , 38 గ్రామ పంచాయతీలు, సుమారు 44వేల పైగా జనాభా ఉంది.ఇక్కడి ప్రజలకు పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెద్ద దిక్కు. అయితే కొంత మంది వసతుల లేమిని దృష్టిలో ఉంచుకోని వైద్యం కోసం తాండూరు, వికారాబాద్ జిల్లా ఆసుపత్రులకు వెళుతున్నారు.ఆలాగే పెద్దేముల్ మండలం కర్ణాటక రాష్ట్రం సరిహద్దులో ఉండటంతో కొంత మంది కర్ణాటక రాష్ట్ర కుంచారం, షాదీపూర్‌ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు.గతంలో 24గంటల వైద్యం, వారంలో రెండు సార్లు కుటుంబ నియంత్రణ ఆఫరేషన్‌లు, పెద్దేముల్, బంట్వారం, కోటపల్లి, ధారూర్‌మండలంతో పాటు ఇతర గ్రామాల ప్రజలు కుటుంబ నియంత్రణకు అధికంగా వచ్చేదని, ఇద్దరు డాక్టర్‌లు, పూర్తి స్థాయిలో సిబ్బంది ఉండేది. ప్రస్తుతం 24గంటల వైద్య సేవలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం  ఉయదం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కుదించడంతో వైద్యులు – సిబ్బంది ఎప్పుడు వస్తారో... ఎప్పుడు పోతారో ... తెలియని పరిస్థితి ఉందని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. సుమారు 20 రోజుల క్రితం పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ఓ స్వర్ణకుమారి అకస్మీక తనికి చేసి సమయపాలన తప్పకుండా పాటించాలని ఆదేశాలు జారీ చేసిన కొంత మంది సమయపాలనను పట్టించుకోవడం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. ప్రస్తుతం పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరుకు



పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కులిపోయిన వైద్య సిబ్బంది కాంటర్స్

మాత్రమే తప్ప అత్యవసర సమయంలో వైద్యం అందటం లేదని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. గతంలో తాండూరు నియోజక వర్గంలోనే పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఓ గుర్తింపు వచ్చింది. కాని 24 వైద్య సేవలను ప్రభుత్వం కుదించడంతో వైద్య సేవలు సక్రమంగా అందడం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి.పెద్దేముల్  మండలంలో ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారు... వారి విధులు ఎంటీ ... వారు ఎక్కడి నుండి వస్తారు... వారు గ్రామాలకు ఎప్పుడు వస్తారు ... తెలియని పరిస్థితి ఉందని పలు గ్రామాల



ఆర్ధాంతరంగా నిలచిన సబ్ సెంటర్ పనులు



మూత బడిన కుటుంబ నియంత్రణ కేంద్రం

ప్రజలు అంటున్నారు.

**పూర్తి స్థాయిలో వసతులు కల్పించాలి ...**

పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గటంల వైద్యంతో పాటు పూర్తి స్థాయిలో వసతులు కల్పించాలి. వైద్యులకు, సిబ్బందికి నిర్మించిన క్వాటర్స్‌లు పూర్తిగ శితిలావస్థకు చేరుకోవడంతో వాటి స్థానంలో కొత్త క్వాటర్స్‌లను ఏర్పాటు చేయాలి. పాడు బడిన కుటుంబ నియంత్రణ స్థానంలో మళ్లీ కుటుంబ నియంత్రణ జరిగేల చర్యలు తీసుకోవాలి. మండల కేంద్రంలో సబ్ సెంటర్ పనులు త్వరలో పూర్తి అయ్యేల అధికారులు చర్యలు తీసుకోవాలి.అప్పుడే గ్రామాల ప్రజలకు ప్రభుత్వం వైద్యం అందుతుంది.  ఇప్పటికైన అధికారులు, పాలకులు చర్యలు తీసుకోని పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

**ఆసుపత్రికి అప్‌గ్రేడ్ చేయాలి ...**

పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య  కేంద్రంలో అన్ని వసతులు కల్పించాలి .ఆరు పడగల నుండి 30 పడగల ఆసుపత్రిక ఆప్‌గ్రేడ్ చేయాలి.24 గంటల పాటు  వైద్య సేవలు , పూర్తి స్థాయిలో సిబ్బంది ఉండేల చర్యలు తీసుకోవాలి. గతంలో కుటుంబ నియంత్రణ చేయడంతో మెదటి స్థానంలో పెద్దేముల్ మండలం నిలచింది. మళ్లీ ఆలా పీహెచ్‌సీలో అన్ని వసతులు కల్పించేల చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.